



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్

సిఐటియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సిఐటియు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జెల్లి నాగేశ్వరరావు మృతి అనారోగ్యంతో మృతిచెందారు. కిడ్నీల సమస్యతో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చేరిన ఆయన శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన నంద్యాల జిల్లా పాములపాడు మండలం లింగాల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో హుస్సేనమ్మ, చిన్న అంబన్న దంపతులకు 1970 జులై 3న జన్మించారు. ఆయన విద్యాభ్యాసం ప్రాథమిక విద్య లింగాల గ్రామంలో, హై స్కూలు విద్య బ్రాహ్మణ కొట్కూరు హాస్టల్లో ఉండే ఎనిమిదవ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్మీడియట్ నందికొట్కూరులో, డిగ్రీ వెలుగోడులో చదువుకున్నారు. విద్యార్థి దశనుంచే ఎస్ఎఫ్ఐలో పని చేస్తూ సిపిఎంకు ఆకర్షితుడయ్యారు. 1995 నుంచి పూర్తికాలకు కార్యకర్తగా చేరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, సిఐటియు వ్యవసాయ సంఘంలో పనిచేశారు. కోడుమూరు డివిజన్ పార్టీ కార్యదర్శిగా 10 సంవత్సరాలు పనిచేశారు. ఆయన సిఐటియులో మధ్యాహ్న భోజనం, ఆశ, గ్రామ సేవకులు, అంగన్వాడి సంఘాలకు బాధ్యతలు తీసుకొని పార్టీని నమ్ముకుని 40 సంవత్సరాల పాటు, తదిశ్వాస వదిలే వరకు పని చేశారు. ఆయనకు భార్య శివలక్ష్మి, కూతుర్లు వీణ, లీల ఉన్నారు. ఆయన తల్లి వ్యవసాయ రంగంలో కోత కూలీగా పనిచేస్తూ మహిళా సంఘం శాఖ సభ్యురాలుగా పనిచేస్తూ కూలీల జట్టు వారందరితో ఒకరోజు కూలి పార్టీకి ఇచ్చేదని తెలిపారు.



నాగేశ్వరరావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న నాయకులు గౌస్‌దేశాయ్, అంజిబాబు, దివాకర్, రఘుబాబు, కె.మోహన్ తదితరులు




జె.నాగేశ్వరరావు (ఫైల్)

పలువురు నివాళి : నాగేశ్వరరావు పార్థివదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామకష్ణ, పిఎస్ రాధాకృష్ణ, కెవి.నారాయణ, ఎండి.అంజిబాబు, ఎండిఆనంద్‌బాబు, టి.రాముడు, ఎం.రాజశేఖర్, సీనియర్ నాయకులు, గోపాల్, మురళీమోహన్, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.మోహన్, జంధ్యాల రఘుబాబు, ఐద్వా రాష్ట్ర నాయకులుఎన్.అలివేలు, జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, అరుణమ్మ, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి జె.దివాకర్, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి, ఆవాజ్‌నాయకులు ఇక్బాల్ హుస్సేన్, సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏసురత్నం, ఎ.నాగరాజు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రాజశేఖర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వర్‌రావు , ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ, డెస్క్‌ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య , సిబ్బంది ఎల్లాగౌడ్, జి.మధు, జగదీశ్వర్‌గౌడ్ , సి.గురు శేఖర్, ఆవాజ్ నాయకులు ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి ఉదయ్, సిఐటియు కార్యదర్శి నగేష్, సుధాకరప్ప, సాయిబాబా, నరసింహులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, ఓల్డ్ సిటీ నాయకులు విజయ రామాంజనేయులు, నాగరాజు, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, కుమార్, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు, ఎస్ఎండి రఫీ, కర్నూలు మండల నాయకులు హుస్సేనయ్య, రంగస్వామి, కెవిపిఎస్ నాయకులు భాస్కర్, ఏసు రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆయన పార్టీ దేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నాగేశ్వరరావు లేని లోటు తీర్చలేనిది : సిపిఎం

ప్రజాశక్తి-పాములపాడు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లి నాగేశ్వరరావు లేని లోటు తీర్చలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిఐటియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన నాగేశ్వరరావు అంత్యక్రియలు నంద్యాల జిల్లా పాములపాడు మండలం లింగాలలో నిర్వహించారు. ఉదయం కర్నూలులో ఆయన తుదిశ్వాస విడిచారు. అనంతరం కర్నూలు వీకర్‌సెక్షన్ కాలనీలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం మధ్యాహ్నం వరకు ఉంచారు. అనంతరం భౌతిక కాయాన్ని లింగాలకు తరలించారు. లింగాలలో నాగేశ్వరరావు రెండో అన్న వెంకటేశ్వర్లు కుమారుడు శ్రీనివాసులు అంతిమ సంస్కారం నిర్వహించారు. లింగాలలో ఆయనను ఖననం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభ లింగాల వాసి సీనియర్ సిపిఎం నాయకులు జె.రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ... నాగేశ్వర్‌రావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, డివైఎఫ్ఐ నాయకునిగా, సిఐటియు జిల్లా నాయకునిగా, సిపిఎం పూర్తి కాలం కార్యకర్తగా అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని అన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఆయన నమ్మిన ఆశయం కోసం చివరిదాకా పని చేశారని కొనియాడారు. సిఐటియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు మాట్లాడుతూ... నాగేశ్వరరావు చివరిదాకా ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని అన్నారు. లింగాల సీనియర్ నాయకులు రామేశ్వరరావు మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లా ఉద్యమం బలోపేతానికి పని చేయడంతోపాటు, లింగాల అభివృద్ధికి కూడా కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం, కర్నూలు, నంద్యాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆవాజ్ నాయకులు, తదితరులు

కెఎంసిలో రూ.50 కోట్లతో నాలెడ్జ్ సెంటర్

-మంత్రి దృష్టికి ఆయా విభాగాల సమస్యలు
-జిజిహెచ్ సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్వపు విద్యార్థుల కృషితో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. జిజిహెచ్ వివిధ విభాగాల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి టిజి. భరత్ అన్నారు.శుక్రవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో మెడికల్ కాలేజీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని పరిశ్రమలు, వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తున్న కెఎంసి పూర్వ విద్యార్థులు కాలేజీ రుణం తీర్చుకునే ఉద్దేశంతో రూ.50 కోట్లతో ప్రస్తుత విద్యార్థులు , సిబ్బందికి ఉపయోగపడే నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయటానికి ముందుకు వచ్చారన్నారు. అందుకు అందరికీ ఆమోద యోగ్యమైన 66.66 సెంట్ల స్థలంలో నాలెడ్జ్ సెంటర్ (ఇందులో అడ్వాన్స్‌డ్ లైబ్రరీ, రీసెర్చ్ సెంటర్, జిమ్ , పెవిలియన్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్, మీటింగ్ హాల్ మొదలగు సదుపాయాలు) సంవత్సరం లోపల ఏర్పాటు చేస్తామన్నారు. భవనం పూర్తయిన తర్వాత దీన్ని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కు అప్పగిస్తామన్నారు. మెడికల్ కాలేజీ సిబ్బంది అందరిని అభిప్రాయం , ఆమోదం తెలపాలని కోరారు. నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి మెడికల్ కాలేజీ సిబ్బంది అందరూ ముక్త కంఠంతో ఆమోదం తెలిపారు. ఆమోదం తెలిపిన సిబ్బంది అందరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కంటి ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, భవనం పాతబడిపోయి పెచ్చులు ఊడుతుందని తెలపాగా సర్వజన ఆసుపత్రి లాగ ఆ పనులను జరిగేలాగా చూస్తామని మంత్రి తెలిపారు. ఆప్టికల్ సోనోగ్రఫీ అన్న పరికరం అవసరం ఉందని తెలుపగా వెంటనే ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిధుల కొరత వల్ల ఐపిఎం బిల్డింగ్ అసంపూర్తిగా ఆగిపోయి ఉన్నదని, నిధులు కేటాయిస్తే త్వరగా పూర్తవుతుందని తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి ద్వారా రూ. 14.16 కోట్లతో 150 బెడ్ల రోగుల సహాయకులకు రాత్రి బస నిమిత్తం నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వారి ద్వారా భవన నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రికి వివరించారు. కెఎంసి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధీర్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ మెన్స్ హాస్టల్‌కు 150 మందికి సరిపోయే గదులు అవసరమని, మార్చురీ దగ్గర ఒక షెడ్ అవసరం ఉందని , ఫ్రీజర్ బాక్స్‌లు అవసరం ఉన్నాయని తెలిపారు. ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద రోగులకు ఇంప్లాంట్స్ ప్రభుత్వం తరపున ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో వేయిస్తే బాగుంటుందని కోరగా ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడుతామని మంత్రి తెలిపారు. ఆయా విభాగాల అధిపతులు అడిగిన అన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. అన్నింటిని పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. విదేశీవైద్య విద్య విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ కెజి. గోవిందరెడ్డి, ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, రఘునాథ్ రెడ్డి , జగదీష్, సాయి ప్రదీప్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం , అన్ని విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి టిజి.భరత్

మైనర్ రిపేర్లు సరిగా లేకపోతే చర్యలు

- కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా సంక్షేమ వసతిగృహాల్లో 15 రోజుల్లోపు మైనర్ రిపేర్లు చేయించి, అవసర వసతులు కల్పించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. నిర్వహణ సరిగా లేకపోతే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సంక్షేమ వసతి గహాల వార్డెన్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. టాయిలెట్లు, ఫ్యాన్లు, లైటింగ్, డోర్ల మెష్, ఆర్ఒప్లాంట్ల మరమ్మతులు 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మైనర్ రిపేర్లకు కేటాయించిన నిధులతో పనులు చేపట్టాలని, మేజర్ రిపేర్లకు సిఎస్ఆర్ నిధులు లేదా పై నుంచి ఏర్పాటు చేస్తామని తెలిపారు. హాస్టళ్ల చుట్టూ ముళ్ళ పొదలు తొలగించాలని, డ్రెయినేజీ పనులు, వీధి దీపాలు వేయించాలని ఆదేశించారు. టాయిలెట్లకు నీటి కనెక్షన్లు, సెప్టిక్‌ట్యాంకులు, సోక్‌పిట్లు ఆర్‌డబ్ల్యుఎస్ఇఇ చేయించాలన్నారు. మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ భారత్ కింద టాయిలెట్లు నిర్మించాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. రెండు రోజుల క్రితం కోసిగి మండల వెనుకబడిన తరగతుల సమీకృత బాలుర వసతి గృహ తనిఖీలో నిర్వహణ లోపాలు గమనించామని, స్క్రాప్ మెటీరియల్ డిస్పోజ్ చేయకుండా వదిలేశారని విమర్శించారు. అన్ని వసతి గృహాల్లో స్క్రాప్ తొలగించాలన్నారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ యాసిడ్‌తో క్లీన్ చేయించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వకపోతే, పాలు–పెరుగు కొని బయటికి పంపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా ఉంచాలన్నారు. హాస్టళ్లు సరిగా లేకపోతే ఖాళీ చేసి మార్చాలి, సిబ్బంది సరిగా లేకపోతే తొలగించాలన్నారు. విద్యార్థులకు ట్యూషన్‌కు మంచి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, గతేడాదితో పోలిస్తే 10వ తరగతి ఉత్తీర్ణత రేటు పెంచాలన్నారు. కొత్త వసతి గృహాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, మైనారిటీ కార్పొరేషన్ అధికారి సబీహాపర్వానా, రెసిడెన్షియల్ పాఠశాలలు కో-కోఆర్డినేటర్ శ్రీదేవి, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, డిపిఒ భాస్కర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ మనోహర్ పాల్గొన్నారు.

జిల్లాలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

- వందరోజుల ప్రణాళిక అమలు సమీక్షలో కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

జిల్లాలో 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులకు ఆదేశించారు. డ్రాప్‌ఔట్‌లను తగ్గించి, హాజరు పెంచి, సి,డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 100 రోజుల ప్రణాళిక, మెంటర్‌గా నియమిత జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, 100శాతం హాజరు నిర్ధారించాలన్నారు. ఆదోని డివిజన్‌లో ఎక్కువ డ్రాప్‌ఔట్‌లను తగ్గించి వలస విద్యార్థులను హాస్టళ్లలో చేర్పించాలని ఆదేశించారు. ఎ, బి గ్రేడ్ విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్', సి, డి గ్రేడ్ వారిని 'రైజింగ్ స్టార్స్'గా పేర్కొని, రైజింగ్ స్టార్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మోటివేట్ చేయాలన్నారు. టీచర్లు పిల్లల సామర్థ్యాలు, సందేహాలు గమనించి ప్రత్యేక తరగతులు, హోమ్‌వర్క్ నిర్వహించాలని చెప్పారు. ప్రతిరోజూ 20 మార్కుల స్లిప్ టెస్టుల్లో యావరేజ్ 15శాతం మించాలని, 14 వెనుకబడిన మండలాలపై దృష్టి పెట్టాలని డిఇఒ సమగ్ర శిక్ష ఎపిసిలకు సూచించారు. ఆర్‌డిఒలు పాఠశాలల పర్యవేక్షణ చేయాలని, హిందీ సబ్జెక్ట్ కొరతకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. గతేడాది మించి ఉత్తీర్ణత పెరగాలని మెంటర్లకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ, జిల్లాలో అక్షరాస్యత 57శాతం మాత్రమే ఉండటంతో తల్లిదండ్రులకు అవగాహనా లోపం ఉండవచ్చని, అధికారులు బాధ్యత తీసుకొని 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. డీఆర్ఒ వెంకట నారాయణమ్మ, డిఇఒ ఎల్.సుధాకర్, సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ లోకరాజు, కర్నూలు, పత్తికొండ ఆర్‌డిఒలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర్ రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, ఎస్‌డిసి అనురాధ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి



పెయిన్‌లెస్ డెలివరీ అయిన మహిళతో సూపరిన్‌టెన్‌డెంట్,డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్యులు

జిజిహెచ్‌లో తొలి పెయిన్‌లెస్ డెలివరీ విజయవంతం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగంలో తొలిసారిగా పెయిన్‌లెస్ డెలివరీని విజయవంతంగా ఆసుపత్రి అడిషనల్ డిఎంఇ అండ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రకు రెండో కాన్పు సమయంలో ఆధునిక సాంకేతికతతో, నొప్పి తగ్గించే ఎపిడ్యూరల్ సహాయంతో పూర్తి నొప్పి లేకుండా సాఫీగా ప్రసవం జరిగిందని అన్నారు. గైనిక్ విభాగంలో తొలి పెయిన్‌లెస్ డెలివరీ విజయవంతం కావడం చాలా గర్వకారణమని, ఇది మా వైద్య నిపుణుల ఆధునిక పరికరాల అందుబాటుకు, సిబ్బంది సమన్వయానికి నిదర్శనమని తల్లి, శిశువు ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అనస్థీషియా ద్వారా ప్రసూతి సమయంలో నొప్పిని గణనీయంగా తగ్గించవచ్చు, ఈ విధానం సురక్షితం, సమర్థవంతంగా సర్జరీ చేశారని తెలిపారు. సామాన్య ప్రజలకు అధునాతన ప్రసూతి సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. భవిష్యత్తులో మరెక్కువ మంది గర్భిణులకు నాణ్యమైన పెయిన్‌లెస్ డెలివరీ సేవలు అందించడానికి ఆసుపత్రి సిద్ధంగా ఉందని అన్నారు. గైనిక్ , అనస్థీషియా వైద్యలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగాధిపతి డాక్టర్ సావిత్రి, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ విశాల, డాక్టర్ రామ్ శివనాయక్, పిజి విద్యార్థులు , వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పిస్తున్న సుధాకర్‌బాబు, తదితరులు

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలానీ మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు నివాళులర్పించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి బాషా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు బి.బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా ఛైర్మన్ వైఎస్‌సి, బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా ఛైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ కె.రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

భారతకమ్యూనిస్టుపార్టీకి వందేళ్లు పూర్తి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్లు పూర్తి చేసుకొని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేశవ్యాప్తంగా శత వార్షికోత్సవాల ముగింపు సభలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కర్నూలు నగరంలో వాడవాడలా సిపిఐ జెండాలను ఎగురవేశారు. కర్నూలు జిల్లా కార్యాలయం ముందు సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించి కొనసాగించారు. వందేళ్లు పూర్తయిన సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు కె. జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప కేకును కట్ చేశారు. జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. 2025 డిసెంబర్ 26 తారీకు నాటికి వందేళ్లు నిండాయన్నారు. రష్యాలో లెనిన్ నాయకత్వంలో 1917 లో జరిగిన అక్టోబర్ మహా విప్లవం ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలపై చర్చలు ప్రారంభమయ్యాయన్నారు. వివిధ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు రూపుదిద్దుకున్నాయన్నారు. విద్యా,ఉపాధి కోసం భారతదేశ నుండి వివిధ దేశాలకు వెళ్లిన అనేకమంది యువకులు నాడు కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులు ఏర్పాటు చేశారని తెలిపారు. మన దేశంలోనూ బ్రిటిష్ వలస పాలన నిర్బంధాల నడుమ అప్పటికే ఉన్న వివిధ విప్లవకారుల గ్రూపులు స్వతంత్రం కోసం వివిధ రూపాల్లో పోరాడుతున్న వారిని సైతం రష్యన్ విప్లవం ప్రభావం పడిందన్నారు. అప్పుడప్పుడే పురుడు పోసుకుంటున్న కార్మిక వర్గం ముంబాయి,కలకత్తా, మద్రాస్,కాన్పూర్ వంటి ప్రాంతాలలో సంఘటితం కావడంతోపాటు కార్మిక వర్గ రాజ్యం పట్ల ఆకర్షితులై అప్పటికే వివిధ గ్రూపులుగా ఉన్న అందరూ కలిసి 1925 డిసెంబర్ 25, 26 తేదీలలో కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ అనే పేరుతో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించాయన్నారు. ఈ దేశంలో దోపిడీ పీడన లేని సోషలిస్టు సమాజం లక్ష్యంగా పార్టీ కార్యక్రమాన్ని ప్రకటించారని, వందేళ్లుగా భారత శ్రామిక ప్రజల ఆశాదీపికగా సిపిఐ వెలుగొందుతుందని గిడ్డయ్య తెలిపారు. దేశంలో బ్రిటిష్ వారి కాళ్లకు అడుగులకు మడుగులు ఒత్తిన ఆర్ఎస్ఎస్ దాని రాజకీయ అనుబంధ సంస్థ అయిన బిజెపి నేడు దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలన సాగిస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులు నిమ్మబలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం నేటికీ 12 సంవత్సరాలైనా ఉద్యోగాల ఊసే లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ వ్యక్తులకు ధర దత్తం చేస్తున్నారన్నారు. నేడు దేశంలో డాలర్ విలువ పెరిగిపోతుందని, రూపాయి విలువ రోజురోజుకు పతనమవుతున్న దన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుని నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుతానికి టిడిపి, జనసేన , బిజెపి వంతపాడుతున్నా యన్నారు. కర్నూలు నగరంలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు జెండాను ఆవిష్కరించారు. నగరంలోని పలుకాలనీలో సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సిపిఐ జిల్లా కార్యాలయంలో జెండాను ఎగురవేసి కేక్ కట్ చేస్తున్న నాయకులు

మంత్రి టిజి.భరత్‌ను కలిసిన డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ ను కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ శంకర్‌శర్మ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో టిజి.భరత్ ను డాక్టర్ శంకర్ శర్మ కలిసి కర్నూలు నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి కర్నూలు ను స్మార్ట్ సిటీగా తయారు చేయాలని కోరారు. గాయత్రీ ఎస్టేట్ సర్కిల్‌ను తగ్గించి ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. దీంతో పాటు నగరంలో గ్రీనరీ పెంచి నగర సమీపంలో ఉన్న నగర వనాన్ని అభివ వృద్ధి చేయాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. మంత్రి టిజి. భరత్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నూతన పరిశ్రమలు ఏర్పడి ఉద్యోగ అవకాశాలు రావాలని డాక్టర్ శంకర్‌శర్మ కోరారు.



పార్లమెంట్ అధికార ప్రతినిధిగా పడిగే సురేష్


ప్రజాశక్తి -కోడుమూరు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్లమెంట్ అధికార ప్రతినిధిగా కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామానికి చెందిన పడిగే సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పార్టీ శ్రేణులు పడిగే సురేష్ ను అభినందించారు. పార్టీకి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు. ఈ నియామకంపై ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

మైపర్‌లో ఘనంగా థెరిసమ్మ 3 వర్ధంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసి కాలేజీలో ఈరోజు తెరిసా శామ్యూల్ జార్జ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చెరుకూరి తెరిసమ్మ 3 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకూరి తెరిసమ్మ తొలిసారి 1983లో రాయలసీమ జిల్లాలోనే రాయలసీమ క్రిస్టియన్ కాలేజీని స్థాపించి దాని ద్వారా ఎస్ఆర్‌సిసి, బిఇడి, తెరిసా డిగ్రీ కాలేజ్, ఎస్ఆర్‌సి స్కూల్ , ఆమె పేరు మీద స్థాపించిన మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్, ఎస్ఆర్‌సి బిఇడి కాలేజీలో చదివిన విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఎంతో క్రమశిక్షణతో విద్యను నేర్పి ఎంతో మందికి ఆదర్శప్రాయమయ్యారు. ఈ సందర్భంగా వక్తలు ఆమె గురించి కొనియాడారు. మైపర్ ఫార్మసి కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెరిస్సమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, ఎస్ఆర్‌సి బిఇడి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, ఐజయ్య, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని నివాళు లర్పించారు.



క్రిస్మస్ రోజు క్రైస్తవులపై దాడిని ఖండించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

క్రిస్మస్ పండుగరోజు క్రైస్తవులపై బిజెపి, దాని అనుబంధసంఘాల దాడులను అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎ.సుభాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ షరీఫ్, పి.ఇక్బాల్ హుస్సేన్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రతిపౌరుడు ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రశాంతంగా జరిగే క్రిస్మస్ వేడుకలలో విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్‌దళ్ ఇతర మత సంస్థలు కలసి క్రైస్తవుల ప్రార్థనా స్థలాలపై వారి అలంకరణల పై దాడులు చేసి ధ్వంసం చేయడం ఆనాగరిక చర్య అని అన్నారు.శాంతి, సౌభ్రాంతుత్వం, పరమత సహనంతో అన్నదమ్ములవలే కలిసి జీవిస్తున్న ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి దాడులు చేస్తున్న వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మతోన్మాద మూకదాడులను అరికట్టడంలో పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడం చూస్తే మతఉన్మాదులకు ఊతమివ్వవడమే అవుతుందన్నారు. హిందూ ,ముస్లిం, క్రైస్తవ తదితర మతాలలో మత ఉన్మాదులు కొందరి వల్ల ఆయా మతాలు బోధించిన మంచితనానికి మసకబారుతుందని అన్నారు. ఒకవైపు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చర్చిలలో ప్రార్థనలు చేస్తుంటే ఇంకొక వైపు మతోన్మాదులు దాడి చేయడం దీన్ని ఏ రకంగా విశ్లేషించాలో భారత దేశ ప్రజానీకమే తేల్చాలన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీవీ

జాతరను ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి - అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతరను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. జనవరి 5న శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం, జాతర సందర్భంగా శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ కమిటీ, దేవదాయ శాఖ, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఫైర్ అండ్ సేఫ్టీ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, వైద్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు జాతరకు హాజరవుతారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా, పూర్తి భద్రత చర్యలతో, శాంతియుతంగా జాతరను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా మైక్, సౌండ్ సిస్టమ్, వీధి దీపాల ఏర్పాటు, సిసి టివి కెమెరాలు, తాగునీటి సౌకర్యం, ప్రత్యక్ష ప్రసారానికి ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, తగిన పోలీస్ బలగాలు, అగ్ని మాపక భద్రత, అన్ని ప్రజా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

నాగేశ్వరరావు మృతి తీరని లోటు

- ఆయన సేవలు మరువ లేనివి : సిఐటియు


పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె.నాగేశ్వరరావు మృతి కార్మిక వర్గానికి తీరని లోటని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో నాగేశ్వరరావు సంతాప సభ గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రామకృష్ణ, కె.వెంకటేశులు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి నాగేశ్వరరావు ప్రజా పోరాటాల్లో కృషి చేశారని కొనియాడారు. సిపిఎం, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల్లో, గ్రామీణ ప్రాంతాల ఉద్యమాల్లో అనేక ప్రత్యక్ష, పరోక్ష పోరాటాలలో పాల్గొని చిత్తశుద్ధితో నిర్వహించారని తెలిపారు. యువజన సంఘం నాయకుడిగా యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా పోరాడారని చెప్పారు. సిపిఎం నాయకులు హనుమంతు, ఆంజనేయులు, రాముడు, సి.హనుమంతు, వెంకటేశులు, రవి, నరసింహులు, లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

జిల్లా కోసం నిరంతర పోరాటం

- జిల్లా సాధన సమితి జెఎసి


దీక్షలో కూర్చున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధన కోసం నిరంతర పోరాటం చేస్తామని జిల్లా సాధన సమితి జెఎసి నాయకులు నూర్ అహ్మద్, రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, అశోకనంద రెడ్డి తెలిపారు. పట్టణంలోని కోట్ల కూడలిలో చేపట్టిన దీక్షలు శుక్రవారం 41వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా సాధనతోనే ఆదోని రెవెన్యూ డివిజన్ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలు కలిపి జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని, సంపూర్ణ బంద్ చేపడతామని తెలిపారు. దీక్షలో చిన్నస్వామి, నల్లారెడ్డి, ఉరుకుందప్ప, ఎర్ర స్వామి, రాముడు, హనుమాన్ సింగ్, తిక్కయ్య, రవికుమార్, రంగనాథ్ కూర్చున్నారు. వారికి సంఘీభావంగా దేవిశెట్టి ప్రకాష్, దస్తగిరి నాయుడు, రామలింగ, ప్రకాష్, వీరేష్ పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

- అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అభివృద్ధి పేరిట ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు సారవంతమైన భూములను రైతుల నుంచి బలవంతపు సేకరించడం ఆపాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బలవంతపు భూ సేకరణ ఆపాలని, అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలని శుక్రవారం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు అధ్యక్షతన ఎమ్మిగనూరులోని తేరు బజారులో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి పేరిట బల్క్ డ్రగ్, విండ్ పవర్, సోలార్, పవర్ గ్రిడ్ తదితర కంపెనీలకు సాగుకు పనికిరాని భూములను రైతుల అనుమతితో తీసుకోకుండా.. రెండు పంటలు పండించే సారవంతమైన భూములను బలవంతంగా తీసుకుంటున్నారని విమర్శించారు. అనకాపల్లిలో బల్క్ డ్రగ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతుసంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై పీడీ యాక్ట్ కింద కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పీడీ యాక్ట్‌ను ఉపసంహరించుకుని విడుదల చేయాలని, రైతుల నుంచి బలవంతపు భూసేకరణను ఆపాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా నాయకులు పి.హనుమంతు, మల్లయ్య, సి.హనుమంతు, కృష్ణ, సూరి పాల్గొన్నారు.


తేరు బజారులో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

కరిడికొండలో సచివాలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కరిడికొండ గ్రామంలో నూతన సచివాలయ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, జనసేన పార్టీ ఆలూరు ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ పాల్గొని సర్పంచి హనుమంతు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాజీ జడ్‌పిటిసి ఉచ్చీరప్ప, టిడిపి నాయకులు కరివేముల మాజీ సర్పంచి బడే సాహెబ్, మాజీ ఎంపిటిసి గిడ్డయ్య గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ బోయ సరోజ, కరిడికొండ దర్గయ్య పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న నాయకులు

ఎస్ఐలను సస్పెండ్ చేయాలి

- న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వీధి రౌడీల్లా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని ఆదోని బార్ అసోసియేషన్ కార్యదర్శి జీవన్ సింగ్ హెచ్చరించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు న్యాయవాదులు నిరసన చేపట్టారు. అంతకు ముందు కోర్టులో విధులు బహిష్కరించి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 24న ఓ నిందితుడు స్వచ్ఛందంగా లొంగిపోవడానికి వస్తే కోర్టు హాలులో సివిల్ దుస్తుల్లో వచ్చి నిందితుని ఈడ్చుకెళ్లి, న్యాయవాది పట్ల దుర్భాషలాడిన చిప్పగిరి, పత్తికొండ ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాది నాగేంద్రయ్య మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తోందని విమర్శించారు. రాష్ట్ర మానవహక్కుల వేదిక నాయకులు యుజి.శ్రీనివాస్ మాట్లాడుతూ... పోలీసులు మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. వీరి తీరుతో సమాజానికి ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జూనియర్ న్యాయవాది శ్రీధర్ సింగ్ మాట్లాడుతూ... నిందితుల పట్ల పోలీసులు ఎలా నడుచుకోవాలో ప్రత్యేక చట్టమే ఉందన్నారు. చట్టాన్ని తుంగలో తొక్కి భయాందోళన గురి చేయడం సమంజసం కాదని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, సీనియర్ న్యాయవాదులు కెజి.వెంకటేష్, విశ్వనాథ రెడ్డి, తబ్రేజ్, హాజీ రజా అహ్మద్, హుస్సేన్ సాని, రామాంజనేయులు, హంప నాగరాజు, బంగారయ్య, రజని, కోసిగి వీరేష్, సద్దాం హుస్సేన్, దేవరాజు, రామలింగ, బాబు సాహెబ్ పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న న్యాయవాదులు


తాగునీరు పారని నీటి ట్యాంకులు

కరిడికొండలో నీటి ఎద్దడి

- పరిష్కరించాలని కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కరిడికొండ గ్రామంలో ఎస్సీ, వాల్మీకి కాలనీల్లో గత నాలుగు రోజుల నుంచి తాగునీటి ఎద్దడి నెలకొందని, పరిష్కరించాలని కాలనీవాసులు శుక్రవారం వాపోయారు. ఆయా కాలనీలకు సరఫరా చేసే నీటి ట్యాంకులకు తాగునీరు సరఫరా చేయకపోవడంతో నీటి ఎద్దడితో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే పరిస్థితి నెలకొందని తెలిపారు. సంబంధిత పంచాయతీ శాఖాధికారులు స్పందించి నీటి ట్యాంకులకు రక్షిత నీటి పథకం నుంచి నీటిని సరఫరా చేసి ఆయా కాలనీవాసుల దాహార్తి తీర్చాలని కోరారు.

వైభవంగా శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపు


అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న అయ్యప్ప మాలధారులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పెద్దహరివాణం గ్రామంలో అయ్యప్ప స్వామి దీక్ష దారుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విగ్రహం ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ మహా మందిరం నుంచి గ్రామంలో పురువీధుల గుండా అయ్యప్ప స్వామిని ఊరేగించారు. ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి వాహనంలో ఉంచి పూర్ణ పుష్పల, కలశం, అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఊరేగించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో కోలాటం, అయ్యప్ప స్వాముల పేట తుల్లితో ఎంతో రమణీయంగా, బాణసంచా కాలుస్తూ, వైభవంగా ఊరేగింపు సాగింది.

ఆదోని జిల్లా ఉద్యమం తీవ్రం

- ఎమ్మెల్సీ బీటీ.నాయుడు ఇల్లు ముట్టడి
- ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధన ఉద్యమం రోజురోజుకు తీవ్రమవుతోంది. జిల్లా ఆవశ్యకత గురించి జెఎసి నాయకులు విస్తృత ప్రచారం చేస్తూ అన్ని వర్గాల మద్దతు కూడగట్టారు. అందులో భాగంగానే పార్టీలకతీతంగా కుల సంఘాలు సైతం నిరసన దీక్షలో కూర్చుంటున్నాయి. జిల్లా సాధన కోసం ఆదోనిలో కోట్ల విగ్రహం వద్ద చేపట్టిన దీక్ష శుక్రవారం 41వ రోజుకు చేరింది.

ఎమ్మెల్సీ బీటీ ఇల్లు ముట్టడి : జెఎసి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీటీ.నాయుడు ఇంటిని ముట్టడించారు. ముందుగా కోట్ల విగ్రహం నుంచి హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న బీటీ.నాయుడు ఇంటి వరకు ఎమ్మిగనూరు రోడ్డు గుండా జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ప్రదర్శన సాగించారు. ఎమ్మెల్సీ బీటీ.నాయుడు ఆదోనిలోనే ఉన్నారని తెలిసి ఆయన ఇంటికి భారీగా చేరుకున్నారు. అప్పటికే త్రీటౌన్ సిఐ రామలింగయ్య ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్సీ బీటీ ఇంటి ముందు జెఎసి ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గేటు తీసి ఇంటి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, జెఎసి నాయకులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఘటన ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. ఎమ్మెల్సీ బయటికి రావాలని విద్యార్థి సంఘాల నాయకులు నినాదాలు చేశారు. జిల్లాతోనే ఆదోని అభివృద్ధి సాధ్యమని, ఇక్కడ నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, పరిశ్రమల స్థాపన జరగాలన్నా జిల్లా అవసరమని జెఎసి నాయకులు రఘురామయ్య, లలిత, అశోకనంద రెడ్డి, వీరేష్, కృష్ణ మూర్తి, నూర్ అహ్మద్ తెలిపారు. ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో ఆదోనికి వచ్చిన నారా లోకేష్ ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, అధికారంలోకి వస్తే ప్రగతి పథంలో నడిపిస్తామని, జిల్లా చేస్తామని హామీ ఇచ్చారని బీటీకి విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, ఉదయ్, తిరుమల, దస్తగిరి వివరించారు. ఎమ్మెల్సీ బీటీ మాట్లాడుతూ... ఆదోని జిల్లా సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరూ దీక్షలు చేస్తున్న విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకున్నారని అన్నారు. ఈ విషయాన్ని తాను వచ్చే నెల మొదటి వారంలో చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి జిల్లాపై స్పష్టత ఇప్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జెఎసి నాయకులు కలిసేలా అనుమతి తీసుకుంటామని చెప్పారు. ఆదోని జిల్లా సాధన పట్ల సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఇక్కడ ప్రజల మనోభావాలు అర్థం చేసుకోవాలని జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. నాయకులు రామలింగ, మణి, నరేంద్ర, ప్రకాష్, మనియర్ ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న జెఎసి నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీటీ

రెవెన్యూ స్పెషల్ క్యాంపులు ప్రారంభం

- బారులు తీరిన అర్జీదారులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ స్పెషల్ క్యాంపులను శుక్రవారం ప్రారంభించినట్లు తహశీల్దార్ పి.రాజేశ్వరి తెలిపారు. మండలంలోని అలువాల, కులుమాల, బైలుప్పల, అగ్రహారం గ్రామాల నుంచి చుక్కల భూములు, నిషేధిత భూములు, అడంగల్ సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించారు. నిర్దేశించిన గ్రామాల ప్రజలే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ సాధారణ సమస్యలపై కూడా అర్జీలు చేతబట్టి బారులు తీరడంతో తహశీల్దార్ కార్యాలయ ఆవరణ అర్జీదారులు, వాహనాలతో కిటకిటలాడింది. వారం రోజులపాటు క్యాంపు ఉంటుందని, ప్రత్యేకించిన సమస్యలపై షెడ్యూలు ప్రకారం నిర్దేశించిన గ్రామాల రైతులు మాత్రమే హాజరుకావాలని తహశీల్దార్, కార్యాలయ సిబ్బంది పదేపదే సర్ది చెప్పాల్సి వచ్చింది. అలువాల గ్రామం నుంచి 31, కులుమాల నుంచి 4, బైలుప్పల నుంచి 10, బి.అగ్రహారం నుంచి 6 చొప్పున మొత్తం 51 అర్జీలు వచ్చాయి.


గోనెగండ్లలో వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

క్యాంపును పరిశీలించిన ఆదోని సబ్ కలెక్టర్

రెవెన్యూ క్యాంపును ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ పరిశీలించారు. ఏ సమస్యలపై ఎన్ని అర్జీలు వచ్చాయి, క్యాంపు నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయా, ఎలాంటి సమస్యలు అధికంగా వస్తున్నాయన్న విషయాలపై తహశీల్దార్‌తో మాట్లాడి తెలుసుకున్నారు.


చిప్పగిరి : ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి రెవెన్యూ స్పెషల్ క్యాంపులు దోహదపడతాయని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. సమస్యలు ఉన్న రైతులందరూ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ స్పెషల్ క్యాంపులు నిర్వహించారు. నగరడోనా, రామదుర్గం, తిమ్మాపురం గ్రామాలకు చెందిన భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించి రైతులకు త్వరలోనే పరిష్కారం చూపుతామని రసీదులను అందజేశారు. ఆర్ఐ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, విఆర్ఒలు మల్లికార్జున, సుభద్ర, వన్నూరు, రైతులు పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. బనవనూరు, డి.కోటకొండ, తంగరడోన, తురవగల్లు గ్రామాల్లో నెలకొన్న సమస్యల అర్జీలను తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి స్వీకరించారు. 22ఎ అర్జీలు రెండు, చుక్కల భూములు 14, అడంగల్ అప్‌డేట్ 13 మొత్తం 29 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. 27న కైరుప్పల, చొక్కనహళ్లి, శంకరబండ, చిరుమాన్ దొడ్డి, 29న బిల్లేకల్లు, బిణిగేరి, చిగిలి, హాలిగేరా, 30న ములుగుందం, చిన్న హోతూరు, జొహరాపురం, యాటకల్లు, 31న ఆస్పరి, ముత్తుకూరు, నగరూరు, కారుమంచి గ్రామాల రైతులు అర్జీలు అందజేయాలని తెలిపారు. ఆర్ఐ రంగస్వామి, మండల సర్వేయర్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ నబి రసూల్, విఆర్ఒలు గోవిందరాజు, బలరాం, రామాంజనేయులు, హరికృష్ణ, ఎర్రి స్వామి, వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. రాష్ట్ర కురువ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప హాజరై, భూసమస్యలు, రెవెన్యూ సంబంధిత అర్జీలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు సూచించారు.




ఆదోని రూరల్



చిప్పగిరిలో అర్జీలను స్వీకరిస్తున్న తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, విఆర్ఒలు


ఆస్పరిలో


ఉల్లిగయ్యను సన్మానిస్తున్న నాయకులు


ఉల్లిగయ్యకు రాష్ట్రస్థాయి పదవి ఇవ్వాలి : టిడిపి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కష్టపడిన వ్యక్తి, మంత్రాలయం నియోజకవర్గ ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత, బీసీల్లో బలమైన నాయకుడిగా ఉన్న చూడి ఉల్లిగయ్యకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలని శుక్రవారం కౌతాళం సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, పట్టణ అధ్యక్షులు రాజానందు డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఉల్లిగయ్యను శాలువా, పూలమాలలతో సన్మానించారు. తెలుగు యువత నాయకులు గొట్టయ్య, సుభాన్ బాష, సుధాకర్, దుర్గాదాస్, గురు పాల్గొన్నారు.

టిడిపి పార్లమెంట్ సెక్రటరీగా కొండా తులసి

- టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి దంపతులకు సన్మానం


వైకుంఠం జ్యోతి దంపతులను సన్మానిస్తున్న కొండా తులసి

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి పార్లమెంటరీ సెక్రటరీగా చిప్పగిరి మండలానికి చెందిన కొండా తులసిని అధిష్టానం ప్రకటించింది. శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ పురుషోత్తం, సొసైటీ ఛైర్మన్ కొండా రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలూరులోని ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి నివాసానికి వెళ్లి వైకుంఠం జ్యోతి, శివప్రసాద్‌కు పూలమాల, శాలువా వేసి సన్మానించారు. కొండా తులసి మాట్లాడుతూ... వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. బెల్డోన గోవిందు, కొండా పెద్దన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నంచర్ల తిమ్మప్ప, వెంకటేష్, రవికుమార్ పాల్గొన్నారు.

పాము కాటుకు గురై చిన్నారి మృతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని నాగలాపురం గ్రామంలో పాముకాటుకు గురయి చిన్నారి మృతి చెందింది. శుక్రవారం ముచ్చిగిరి రాజగోపాల్, మీనాక్షి దంపతుల కుమార్తె సింధూర (1)ను వారి నివాసంలోనే పాము కాటు వేసింది. చూసిన తల్లి అప్రమత్తమై వెంటనే ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కొంతసేపు వైద్యం అందించినా కోలుకోలేక మృతి చెందింది. సింధూర ఒకే కుమార్తె కావడంతో తల్లిదండ్రులు, బంధుమిత్రులు రోధనలు మిన్నంటాయి. చిన్నారిని చూసి ప్రతి ఒక్కరూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గుడేకల్

- బహుమతులు అందించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

క్రికెట్ టోర్నీ విజేతగా గుడేకల్లు జట్టు నిలిచింది. క్రిస్మస్ పండగ సందర్భంగా పూలచింత సర్పంచి బండే గురుస్వామి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయ్, టిడిపి నాయకులు, రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.నారాయణరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మొదటి బహుమతి రూ.20 వేలు మాధవరావు దేశాయ్, ముగతి ఈరన్నగౌడ్, రెండో బహుమతి రూ.10 వేలు నారాయణరెడ్డి ఇచ్చారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పూలచింతపై గుడేకల్ గ్రామం జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. పూలచింత చర్చి ఆవరణలో గ్రామ నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన నాయకులను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి, క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రికెట్ మాత్రమే కాకుండా కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలను ప్రోత్సహించడానికి కృషి చేస్తామన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. విజేతగా నిలిచిన జట్టు సంతోషపడి గ్రామంలోనే ఆగిపోరాదని, మరింత శ్రమతో నేషనల్ స్థాయిలో రాణించాలన్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పార్థసారధిరెడ్డి, కైరవాడి వీరారెడ్డి, గురజాల శివారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గజేంద్రరెడ్డి, మిట్టసోమపురం ఎంపిటిసి వీరేష్, లింగన్న, హేజ్ ఖేల్, ఇబ్రహీంపురం మారెప్ప, గాలప్ప, గణేష్, హాలహర్వి ప్రభుదాస్, ఎర్రం నాయుడు, పేట రాముడు, వెంకటరాముడు, కనకవీడు శివన్న, దస్తగిరి, ఎర్రన్న, విజయ్, నందవరం వడ్డేగేరి నరసింహులు, రియాజ్, చాకలి మల్లికార్జున, తెలుగు ఈరన్న, చాకలి శ్రీనివాసులు, చాకలి ఈరన్న పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న నాయకులు



ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణమ్మ

పార్టీ బలోపేతానికి కృషి

- ఎమ్మెల్సీ బీటీని కలిసిన కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన కృష్ణమ్మ శుక్రవారం ఎమ్మెల్సీ బీటీ.నాయుడును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కృష్ణమ్మను ఎమ్మెల్సీ బీటీ సన్మానించారు. బీటీ మాట్లాడుతూ... చంద్రబాబు ఆదేశాలను పాటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. టిడిపి నాయకులు శ్రీరాములు, నారాయణ, మల్లేష్, నీలకంఠ, పెద్దతుంబలం గౌస్, షాజిద, వలీ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై అధికారుల ఆరా




విద్యుత్ సమస్యలపై ఆరా తీస్తున్న అధికారులు

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యుత్ సరఫరా సమస్యలపై శాఖాధికారులు ఆరా తీశారు. శుక్రవారం మండలంలోని మాలపల్లి, చౌళహళ్లి గ్రామాల్లో 'కరెంటోళ్ల జనబాట' నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎఇ గోవింద ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో కాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించామని, వాటిని మార్చేందుకు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇంటింటికీ తిరిగి 'విద్యుత్‌ను ఆదా చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం' అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్ అధికారులు నరసప్ప, రాజశేఖర్, చాంద్ బాషా, భీమా, ప్రదీప్ పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి పని చేయాలి

- ఎమ్మెల్యే బీవీ, గుడిసె కృష్ణమ్మ



ఎమ్మెల్యే బీవీ, కృష్ణమ్మను సన్మానిస్తున్న కార్యకర్తలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ తెలిపారు. శుక్రవారం కృష్ణమ్మ, టిడిపి పార్లమెంట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెక్రటరీలు ఎమ్మెల్యే బీవీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

క్రీడలతో ఐక్యతను పెంపొందించాలి

- టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి

ప్రజాశక్తి -ఆలూరు

క్రమశిక్షణతో కూడిన క్రీడలతో ఐక్యత పెంపొందించుకోవాలని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శుక్రవారం ఆలూరు జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ ప్రారంభించారు. మొదటి, రెండో బహుమతి రూ.30 వేలు, రూ.20 వేలను వైకుంఠం జ్యోతి దంపతుల తనయులు వైకుంఠం దినేష్, వైకుంఠం శ్రీరామ్ దాతలుగా వ్యవహరించి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వైకుంఠం జ్యోతి

పిల్లల్లో అరుదైన పెరిటోనైటిస్ కేసుకు మెడికవర్ హాస్పిటల్స్‌లో చికిత్స

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో బద్రినాథ్ అనే బాలునికి వచ్చిన అత్యంత అరుదైన, ప్రాణాపాయకర పరిస్థితి అయిన పెరిటోనైటిస్ అపెండిక్స్ (Peritonitis Secondary to Perforated Appendix, Septic Shock) వల్ల ఏర్పడిన పెరిటోనైటిస్, అలాగే సెప్టిక్‌షాక్ పరిస్థితిని వైద్యులు సకాలంలో గుర్తించి విజయవంతంగా చికిత్స అందించారు. సాధారణంగా పిల్లల్లో అపెండిక్స్ సమస్యలు కనిపించినప్పటికీ, అపెండిక్స్ పగిలిపోవడం వల్ల ఈ స్థాయిలో పెరిటోనైటిస్ , సెప్టిక్ షాక్ రావడం అత్యంత అరుదైన కేసు అని వైద్యులు తెలిపారు. వైద్యుల మాటల్లో, ఈ పరిస్థితి ఎక్కువగా లక్షణాలను నిర్లక్ష్యం చేయడం లేదా ఆలస్యంగా వైద్యం తీసుకోవడం వల్ల ఏర్పడుతుంది. ఈ బాలుని విషయంలో కూడా ఆలస్యంగా ఆసుపత్రికి చేరడంతో పరిస్థితి అత్యంత తీవ్రమైంది. అయితే మెడికవర్ హాస్పిటల్స్‌లో చేరిన వెంటనే వైద్య బృందం అత్యవసరంగా స్పందించి, తక్షణ చికిత్స చర్యలు చేపట్టడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు.

ఈ క్లిష్టమైన కేసును జనరల్ సర్జన్ డాక్టర్ భార్గవ వ్యాస్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స ద్వారా నిర్వహించారు. చిన్నారి పరిస్థితిని పూర్తిగా పర్యవేక్షిస్తూ డాక్టర్ సింధూరా రెడ్డి (పీడియాట్రిషన్ అండ్ నియోనాటలజిస్ట్) కీలక పాత్ర పోషించారు. సెప్టిక్ షాక్ పరిస్థితిలో ఉన్న చిన్నారికి అత్యవసర ఐసియు సంరక్షణ, యాంటీబయాటిక్స్, ద్రవాల నిర్వహణ వంటి చికిత్సలు సకాలంలో అందించారని వైద్యులు వెల్లడించారు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "పిల్లల్లో కనిపించే అరుదైన, తీవ్రమైన వ్యాధులను కూడా మా ఆసుపత్రిలో నిపుణుల బృందం సకాలంలో గుర్తించి చికిత్స అందించగలుగుతోందన్నారు. బాలుని విషయంలో ఆలస్యం జరిగినప్పటికీ, మా వైద్యులు తీసుకున్న తక్షణ నిర్ణయాలు, సమన్వయం వల్ల ప్రాణాలను కాపాడగలిగామని అన్నారు. ఈ విజయానికి కారణమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు.ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతూ కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందానికి, సిబ్బందికి సకాలంలో ప్రాణరక్షణ చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



పెరిటోనైటిస్ కేసు నుంచి క్షేమంగా బయట పడిన చిన్నారితో మెడికవర్ వైద్యులు



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఇ ప్రదీప్‌కుమార్

కరెంటోళ్ళ జనబాటకు గ్రామాల్లో ఆదరణ

ఎస్ఇ ప్రదీప్‌కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశాలకు అనుగుణంగా కరంటోళ్ల జనబాటలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లాలో 37 సెక్షన్ల పరిధిలో 28 గ్రామాలు, పట్టణాల్లో 11 వార్డులలో కరంటోళ్ల జనబాట నిర్వహించారు. ప్రజలనుంచి మంచి ఆదరణ ఉందని ఎస్ఇ ఆర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 వరకు వాలిన స్తంభాలు, తీగలకు చెట్టుకొమ్మలు తగలడం మరియు ఇతర సమస్యలను గుర్తించామన్నారు. ఈ సమస్యలను నిర్ధారించిన ఎస్ఒపి నియమాల ప్రకారం సరి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణకు కర్నూలు జిల్లా నోడల్ ఆఫీసర్ చక్రపాణి జిఎం, సిఎస్‌సి, కార్పొరేట్ ఆఫీస్, తిరుపతి వారు ఆర్కే దుద్యాల గ్రామము, కర్నూలు మండలంలో, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.ప్రదీప్ కుమార్. ఎమ్మిగనూరు మండలంలోని రాళ్లదొడ్డి గ్రామంలో సందర్శించి ఉద్యోగస్తులకు తగు సూచనలు , గ్రామస్తులతో విద్యుత్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



ప్రముఖ కాపు నాయకులు, విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐదు రోడ్ల కూడలి లోని కర్నూలు నగర బలిజ సంఘం కార్యాలయంలో సంఘం కార్యవర్గ సభ్యులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలిజ సంఘం అధ్యక్షు కార్యదర్శులు గాండ్ల లక్ష్మన్న, మండ్లెం రవికుమార్ మాట్లాడుతూ పిన్న వయసులోనే మరణించినా జనం గుండెల్లో ఇప్పటికీ పదిలంగా ఉన్న మహోన్నత నాయకుడు రంగా అని, కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలబడ్డాడు కాబట్టే నేటికీ జనం ఆయనను అభిమానిస్తున్నారన్నారు. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా నాయకుడు వంగవీటి రంగా విగ్రహం కర్నూలు లో ఏర్పాటు చేయాలన్నారు. ఒక సెంటర్ కు రంగాపేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సోమశేఖర్, సహదేవుడు, ప్రకాశ్ బాబు, ఆంజనేయులు, రామిరెడ్డి, రామకృష్ణ, లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదనరావు,చెన్నకేశవులు, రమేష్, రామాంజ నేయులు, కేశవులు , రాయల మహిళా సంఘం నాయకురాలు సుజాత, సుధావర్షిణి, బ్రాహ్మణి, విజయలక్ష్మి, నవిత, సరస్వతి పాల్గొన్నారు.

అజేయమైనది కమ్యూనిజం

సిపిఐ నాయకులు దూల్ల భాస్కర్

ప్రజాశక్తి -కోడుమూరు



కోడుమూరులో సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన

ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజం అజేయమైనదని, నిరుపేదలకు అండ కమ్యూనిజమేనని సిపిఐ సీనియర్ నాయకులు దూల్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం సిపిఐ శత జయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక హమాలీ సంఘం కార్యాలయం నుండి గూడూరు సర్కిల్‌లోని సిపిఐ కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్టీ నినాదాలు హోరెత్తించారు. తప్పెట దరువుల మధ్య ఎర్రజెండా రెపరె పలతో సాగిన ర్యాలీ పట్టణంలో ఆకర్షణంగా నిలిచింది. సిపిఐ జండాను సిపిఐ సీనియర్ నాయకులు దూల్ల భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు కేక్‌ను కట్ చేసి సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దూల్ల భాస్కర్ మాట్లాడుతూ నిరుపేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని కార్మిక, కర్షకులకు అన్యాయం జరిగితే వారికి న్యాయం జరిగే వరకు పోరుబాట సాగించిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీనే అని అన్నారు. మందేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిందని 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని 101 వ సంవత్సరంలోకి ప్రవేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాములు గౌడ్, ఎఐటియుసి మండల కార్యదర్శి రాముడు ఎపి వ్యవసాయ కార్మికసంఘం నాయకులు మునిస్వామి, రామాంజనేయులు, నాగేష్, తిమ్మప్ప,ఎపి మహిళా సంఘం నాయకురాలు సులోచనమ్మ, ఎఐయస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగస్వామి, వీరేంద్ర, మునిస్వామి, హమాలీ సంఘం నాయకులు నాగేష్, వెంకటేశ్వర్లు, సుంకన్న, రవి, మద్ది, సాయి, దాము వెంకటస్వామి, వీరన్న, ఆటో యూనియన్ జిల్లా నాయకులు మధు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాధవస్వామి, అశోక్, జీపు అసోసియేషన్ నాయకులు లక్ష్మన్న, మహేష్, వర్కర్ సిపిఐ నాయకులు రాముడు, గోవిందు రంగన్న, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

జిల్లా కలెక్టర్ సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలో నిర్వహించిన వీర్‌బాల్ దివస్-2025 కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, బాలల ధైర్యం, త్యాగాలను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రపతి చేతుల మీదుగా వీర్‌బాల్ పురస్కారాలు అందుకున్నవారిలో కర్నూలు జిల్లా మద్దికెర మండలంశివాని ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు. బాలల అభివృద్ధికి జిల్లాలో పనిచేసే సంస్థలు, ఎన్‌జిఒలు, అధికారులు చొరవ తీసుకుని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎల్.భాస్కర్, బాలల అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి -కోడుమూరు

మండల పరిధిలోని పాలకుర్తి గ్రామానికి చెందిన రెడ్డి పోగు యశ్వంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం రాత్రి మృతి చెందారు. యువకుడి కుటుంబాన్ని ఆయన శుక్రవారం పరామర్శించారు. విషయం తెలిసిన వైసిపి కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ యశ్వంత్ శుక్రవారం ప్రభుత్వాస్పత్రికి చేరుకుని యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

సౌత్ జోన్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌నకు కర్నూలు స్విమ్మర్స్

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

హైదరాబాద్ గచ్చిబౌలి స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్ లో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న 36 వ సౌత్ జోన్ ఆక్వాటిక్ చాంపియన్షిప్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కర్నూలు జిల్లా ఈత క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈమేరకు ప్రాతినిధ్యం వహించనున్న గ్రూప్-1 బాలుర విభాగం ఈత పోటీల్లో వై.దేవ్ శృత్ సాయి, పి.హేమలత, వాటర్ పోలో పోటీల్లో కె.శృతి, బి.శిరి చేతన రాజ్, పి.లహరి, సి.భవేశ్వర్ నాథ్ రెడ్డి, ఎం.హేమచంద్రలను డీఎస్‌డీవో భూపతి రావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కర్నూలు డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ అసోసియేషన్ సెక్రెటరీ రామకృష్ణ యాదవ్‌లు అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి దస్తగిరి, జాయింట్ సెక్రెటరీలు రామకృష్ణ, శివరాజ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు హజరథయ్య, శివ ప్రసాద్, సభ్యులు వెంకటేష్, విశ్వనాథ్ రెడ్డి, రహమత్ భాష పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 24 దరఖాస్తులు

ప్రజాశక్తి - సి బెళగల్

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణకు తహసీల్దార్ వెంకటలక్ష్మి నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కంభదహాల్, బెళగల్ గ్రామాల నుండి 24 దరఖాస్తులు వచ్చాయి. చుక్కల భూముల నుండి, ప్రభుత్వ భూములుగా నమోదైన పట్టా భూములను, ఆన్లైన్‌లలో దీర్ఘకాలికంగా ఉన్న రైతుల సమస్యల పరిస్కారం కోసం ప్రభుత్వం ఈ సదస్సులను ఈనెల 26 నుండి 30 వరకు చేపట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని రైతులను తహశీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగభూషణం, గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

జె.నాగేశ్వరరావుకు జోహార్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన సిఐటియు ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు భౌతిక కాయానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘువేంద్ర, అబ్దుల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్‌బాషా, జిల్లా నాయకులు హరి కిషన్‌రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు అనిల్, అబుబాకర్, యోగి నివాళి అర్పించారు.

స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

- తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

భూ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాల్లో నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కానీ భూములు, అడంగల్‌లో ప్రభుత్వ భూములకు నమోదుగా ఉన్న పట్టా భూముల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. **ఆలూరు** తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ శోభ సువర్ణ తెలిపారు.



కౌతాళంలో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి



ఆలూరులో మాట్లాడుతున్న తహశీల్దార్ శోభ సువర్ణ



కూరగాయల మార్కెట్లో కాటాలు తస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి, పర్యవేక్షక సిబ్బంది కేశవరెడ్డి తో కలిసి శుక్రవారం తెల్లవారుజామున కూరగాయల మార్కెట్ యార్డులో జరుగు కాటాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాపారస్తులు తమ కాటాలను లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ వారితో సీలు వేయించుకోవాలని ఆదేశించారు. యార్డు కార్యదర్శి జయలక్ష్మి కూరగాయల వ్యాపారస్తులను కూరగాయల వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలలోనే వేయాలని ఆదేశించారు. అంగడి యజమానులను ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నిషేధించాలని ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని గ్రహించిన ఎడల వారిపై రూ.1000 నుండి రూ.5000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఆంధ్ర సీనియర్ పురుషుల కబడ్డీ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎంపి బస్తిపాటి నాగరాజు తదితరులు

క్రిస్మస్‌ను పురస్కరించుకొని కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో ఏబీఎం చర్చి ఆధ్వర్యంలో 72వ ఆంధ్ర సీనియర్ పురుషుల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి కురువ నాగరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్, మాధవి కృష్ణ యాదవ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచలి శ్రీకాంత్, నిర్వహకులు మోషన్, కరుణాకర్‌రాజు, ప్రసాద్ పాల్గొన్నారను. ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 24 టీములు హాజరయ్యాయి. ఈ క్రీడలు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు.

వినతులను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలిపారు. శుక్రవారం కోడుమూరు ఎమ్మెల్యే తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుండి అర్జీలను ఆయన స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్నింటికి తక్షణ పరిష్కారం అందించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు నియోజకవర్గానికి చెందిన 27 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శుక్రవారం కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. కర్నూలు నియోజకవర్గంలో ఇప్పటివరకు 133 మందికి 1కోటి 26 లక్షల 31వేల 142 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించామని మంత్రి తెలిపారు.

మంత్రిని కలిసిన టిడిపి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్




టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ, అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్‌లు శుక్రవారం మంత్రి టిజి.భరత్‌ని కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజి. భరత్‌ని వారు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను జిల్లా అధికారి పరిశీలన

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోని బ్రాహ్మణదొడ్డిలో జరుగుతున్న ఉపాధి పనులను జిల్లా అంబుడ్స్ అధికారి రాజసం సురేంద్ర శుక్రవారం పరిశీలించారు. జెఈ రంగస్వామి, టీఏ రామా శంకర్, మేటి మౌలాలి సమక్షంలో పనులను పరిశీలన అనంతరం కూలీల హాజరు, మస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొలతల ప్రకారం పనులు చేస్తే వేతనాలలో ఏమాత్రం అవకతవకలు ఉండవని అన్నారు. వేళలు పాటించి ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకప్ప

నీటి సమస్యను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తా

- జనసేన ఇన్‌ఛార్జీ వెంకప్ప

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తెస్తే.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. శుక్రవారం ఎల్ఎల్‌సి గెస్ట్ హౌస్‌లో జనసేన మండల కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న నీటి సమస్యను తనకు తెలియజేస్తే తాను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుని ముందుకెళితే నియోజకవర్గం అభివృద్ధి చేందుతుందని చెప్పారు. టిడిపి సీనియర్ నాయకులు గోవిందు గౌడ్, బాగోడి రాముడు, జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, మైనారిటీ మండల అధ్యక్షులు ముల్లా మోయిన్, టిడిపి మండల కోకన్వీనర్ జాకీర్, బిజెపి నాయకులు ప్రసాద్, జనసేన మండల కో కన్వీనర్ వీరేష్, టీ స్టాల్ చిన్న, బాగోడి శీను, నాగరాజు, తాయప్ప, కృష్ణ, ఎస్ఎంసి ఛైర్మన్ ద్వారకనాథ్, జిలాన్ బాష పాల్గొన్నారు.

శ్రీమఠంలో కొనసాగుతున్న భక్తుల సందడి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో సందడి నెలకొంది. శుక్రవారం స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుంగభద్ర నదీతీరం నుంచి వచ్చిన భక్తులకు కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా దర్శన అవకాశం కల్పించారు. శ్రీమఠం ప్రధాన ఆర్చి నుంచి క్యూలైన్ ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక సేవాదారులకు, విఐపిలకు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్‌లు ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు.

17వ రోజూరిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరులో శుక్రవారం 17వ రోజూ దీక్షలను చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఆదోని జిల్లా సాధన సమితి జెఎసి నాయకులు గణేష్, ఆఫ్రిది, శేఖర్, కృష్ణ, రాజు, ఏసేబు, సత్య రెడ్డి, బాల రాజు, బతకన్న మాట్లాడారు. జెఎసి నాయకులు హనీఫ్, ప్రసాద్, సత్తన్న, ఎల్లప్ప, నరసింహుడు, రాముడు, వీరేష్, చేనేత నాగరాజు, నీలకంఠ పాల్గొన్నారు.





బస్సు ముందు పడిన మృతదేహాలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- మంత్రులు బీసీ జన్దార్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్
- యాళ్ళూరులో 30 పడకల ప్రభుత్వాస్పత్రి ప్రారంభం



రిబ్బన్ కట్ చేస్తున్న మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి - గోస్పాడు

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం గోస్పాడు మండలం యాళ్ళూరు గ్రామంలో రూ.5.33 కోట్లతో నిర్మించిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, కలెక్టర్ జి.రాజకుమారిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు సమర్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ కాంపౌండ్ వాల్‌ను, ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రికి వచ్చే దారికి సీసీ రోడ్డును త్వరలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాళ్ళూరు గ్రామంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థలం కేటాయించిన దాతలకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కేవలం ప్రైవేటు ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం అందుతుందనే భ్రమలో నుంచి ప్రజలు బయటికి రావాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ నేడు అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్యులతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో అత్యవసర వైద్య సేవల కోసం నంద్యాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం తగ్గుతుందన్నారు. ప్రజలు కూడా ఆహార నియమాలతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాళ్ళూరు గ్రామంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తల్లీబిడ్డల సంరక్షణ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, డెంటల్ సర్వీసెస్, ఫిజియోథెరపీ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 9 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 11 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 2 ఏరియా ఆసుపత్రులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎంపీ భూమా బ్రహ్మానంద రెడ్డి, డిసిహెచ్ఎస్ లలిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, తహశీల్దారు షేక్ మొహిద్దీన్, ఎంపీడీవో షేక్ అమానుల్లా, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచి గడ్డం రత్నమ్మ, టిడిపి నాయకులు, సచివాలయాల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెత్తురోడిన జాతీయ రహదారి

- ప్రైవేట్ బస్సును ఢీ కొట్టిన కారు
- అక్కడికక్కడే నలుగురు మృతి... - ఇద్దరికి తీవ్ర గాయాలు
- మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు
- రోడ్డు ప్రమాదం పట్ల ఎమ్మెల్యే అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల-బత్తులూరు మధ్య ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంతో రక్తసిక్తంగా మారింది. ప్రయివేటు ట్రావెల్ బస్సును కారు ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు దుర్మరణం చెందారు. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉండడంతో పరిస్థితి భయానకంగా మారింది. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు హైదరాబాద్ నిజాంపేటకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వివరాలు..

హైదరాబాద్‌లోని నిజాంపేటకు చెందిన గుండెరావు కులకర్ణి ప్రయివేటు టూరిస్టు బస్సు యాత్రికులకు బస్సు వెంట కారులో వెళ్లి క్యాటరింగ్ చేస్తూ జీవించేవారు. ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన టూరిస్టు బస్సు యాత్రికులకు క్యాటరింగ్ ఒప్పందం చేసుకుని టొయోటా క్వాలిస్ వాహనంలో గుండెరావు కులకర్ణి (46), కుమారులు శివ సాయి కులకర్ణి, సిద్ధార్థ కులకర్ణిలతో పాటు శ్రావణ్ (21), ఇటికాడి నరసింహులు (30), సిద్ధప్ప (50)లు బయల్దేరారు. గురువారం రాత్రి తిరుపతి నుండి వాహనంలో హైదరాబాద్‌కు బయల్దేరారు. శుక్రవారం తెల్లవారుజామున ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలోని సబ్ స్టేషన్ వద్దకు చేరుకోగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డు ఆటువైపు వెళ్లి ఎదురుగా వస్తున్న సిజిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న గుండెరావు కులకర్ణి (46), శ్రావణ్ (21), ఇటికాడి నరసింహులు (30), సిద్ధప్ప (50) అక్కడక్కడే మృతి చెందారు. శివ సాయి కులకర్ణి, సిద్ధార్థ కులకర్ణి తీవ్రంగా గాయపడ్డారు. సిద్ధార్థ, శివసాయి హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో చదువుతున్నారు. సిజిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుండి పుదుచ్చేరికు వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. కాగా బస్సులోని ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. వారిని వేరే బస్సులో వారి గమ్యస్థానాలకు తరలించారు. టొయోటా క్వాలిస్ వేగంతో బస్సును ఢీకొట్టడంతో నుజ్జునుజ్జయింది. విషయం తెలిసిన ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, రూరల్ సిఐ రమణ, ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతి చెందిన కులకర్ణి, శ్రావణ్, నరసింహులు, సిద్ధప్ప



బస్సును ఢీకొట్టడంతో నుజ్జు నుజ్జు అయిన కారు

గాయపడిన వారిని 108లో నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి : రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. గాయపడిన వారికి తక్షణ వైద్య సాయం అందించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ..

- రెండు నియోజకవర్గాల్లో సిఐటియు ప్రచార జాతాలు ప్రారంభం
- జాతీయ మహాసభను జయప్రదం చేయాలి : వి.యేసురత్నం

ప్రజాశక్తి - వెలుగోడు

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం కోరుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార ఆటో జాతాలను శుక్రవారం ప్రారంభమయ్యాయి. సిఐటియు జాతీయ మహాసభలపై ప్రజలకు నాయకులు అవగాహన కల్పిస్తూ ఆత్మకూరు, వెలుగోడు, కొత్తపల్లి, నందికొట్కూరు, జూపాడుబంగ్లా తదితర మండల కేంద్రాల్లో జీపుజాతా కొనసాగించారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం పట్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిన తీరును ఎండగట్టారు. విశాఖలో ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోకపోవడాన్ని దుయ్యబట్టారు. విశాఖలో జరిగే జాతీయ మహాసభలలో కార్మికులకు, వారి చట్టాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి విశాఖ నగరం ఉక్కు రక్షణ కోసం సిఐటియు అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందని ప్రజలకు తెలిపారు. అనంతరం వెలుగోడులో జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం మాట్లాడారు. ఈ నెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరగనున్న విశాఖ నగరంలో సిఐయుటి అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డి.రాంనాయక్, వెలుగోడు మండల కార్యదర్శి నాగమోహన్, నాయకులు మా బాష, శివ, ఎర్రబాషా, హుస్సేన్ బాష, మస్తాన్, రామ్మోహన్, వెంకటేష్ నాయక్, బాలాజీ పాల్గొన్నారు.



ప్రచార జాతాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం

భవన కార్మికుల నమోదు తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యాక్ట్ ప్రకారం పది మందికి మించి కార్మికులు పని చేస్తున్న ప్రతి భవన నిర్మాణ పని స్థలంలో పని చేసే కార్మికులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం చట్టాలపై జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ సెస్ వసూలు విషయంలో ప్రతి నెల 10వ తేదీలోగా సెస్ జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జనవరి 1 నుంచి నవంబర్ వరకు ఇప్పటివరకు పబ్లిక్ నిర్మాణాల నుంచి రూ.9,21,72,426, ప్రైవేట్ నిర్మాణాల నుంచి రూ.1,96,77,308 సెస్ వసూలు చేసినట్లు తెలిపారు. 20 మందికి మించి కార్మికులు పని చేస్తున్న ప్రతి సంస్థలో కార్మికులందరూ ఈపీఎఫ్ఓలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ బషీరున్నిసా బేగం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిటిఓ లక్ష్మీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ బస్సీరున్నిసా

జె.నాగేశ్వరరావు మృతి తీరని లోటు : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కామ్రేడ్ జెల్లి నాగేశ్వరరావు మృతి కార్మికోద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. జె.నాగేశ్వర రావు మృతికి సిపిఎం నంద్యాల జిల్లా కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం ప్రకటించింది. కామ్రేడ్ నాగేశ్వరరావు విద్యార్థి ఉద్యమంలో పని చేస్తూ జిల్లా కార్యదర్శిగా, యువజన ఉద్యమంలో జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ యువతను ఉద్యమాల వైపు నడిపారని తెలిపారు. అనంతరం సిఐటియు ఉద్యమంలో అనేక రంగాల్లో ముఖ్యంగా తలారుల సంఘం లాంటి సంఘాల్లో ఉద్యమాన్ని నిర్మించారని, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా కూడా పని చేశారన్నారు. సిఐటియు జిల్లా నాయకుడిగా ఉంటూ అనారోగ్యంతో మృతి చెందిన కాంమ్రెడ్ నాగేశ్వర రావుకు జిల్లా కమిటీ తరఫున జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



రిజర్వాయర్‌లో లీకేజీని గుర్తిస్తున్న అక్షిత కంపెనీ నిపుణులు

అవుకు రిజర్వాయర్‌లో లీకేజీ గుర్తింపు

- కనిపెట్టిన అక్షిత కంపెనీ నిపుణులు

ప్రజాశక్తి - అవుకు

అవుకు రిజర్వాయర్‌లో కరకట్టల కింది భాగంలో వస్తున్న లీకేజీని అక్షిత కంపెనీకి చెందిన ఐఐటి నిపుణులు శుక్రవారం గుర్తించారు. రిజర్వాయర్ కింద భాగంలో లీకేజీని అరికట్టేందుకు ప్రభుత్వం కర్ణాటకకు చెందిన అక్షిత కంపెనీతో ఈనెల 13న పనులను ప్రారంభించింది. గత రెండు వారాలుగా అక్షిత కంపెనీకి చెందిన ఐఐటి నిపుణుల బృందం నీటి అడుగు భాగంలో లీకేజీ ప్రాంతాలను గుర్తించేందుకు వివిధ రకాల నూతన సాంకేతిక పరికరాలను ఉపయోగించి గుర్తించినట్లు ఎస్సార్ బీసీ డీఈ సాయికిరణ్ తెలిపారు. సీఈ కబీర్ బాషా, ఎస్సి రెడ్డి శేఖర్ రెడ్డి, ఈఈ శుభ కుమార్‌లు రిజర్వాయర్ వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. లీకేజీ గుర్తించిన ప్రాంతం వద్ద కొంతమేర అడ్డుగా ఉందని వాటిని పూర్తిగా తొలగించి అక్కడ లిక్విడ్ సిమెంట్ ద్వారా భర్తీ చేసి నీటి లీకేజీని అరికడతామని తెలిపారు. నీటి లీకేజీని గుర్తించడంతో అటు ప్రజలు ఇటు అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో త్వరగా అధికారులు నీటి లీకేజీని గుర్తించారు. దీంతో మండల ప్రజలు మంత్రి బీసీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ప్రజావేదిక కార్యక్రమం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శనివారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రతాప్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో 1.4.2024 నుండి 31.3.2025 వరకు జరిగిన పనులపై 21.11.2025 నుండి 24.12.2025 వరకు గ్రామాలలో 19వ విడత సామాజిక తనిఖీ జరిగిందన్నారు. ఈ సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై శనివారం ప్రజా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు హాజరు కావాలన్నారు.



మాట్లాడుతున్న ఎపిఒ

రూ.160 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి

- అభివృద్ధి, సంక్షేమం కూటమి పాలనలోనే సాధ్యం : మంత్రి బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలో రూ.160 కోట్లతో 735 పనులను పూర్తి చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో రూ.2 కోట్లతో వేసిన సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను, ప్రభుత్వ వైద్యశాలలో సొంత నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం పలు వీధుల్లో మంత్రి పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు మంత్రి ద ష్టికి తెచ్చిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కూటమి పాలనలోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక గ్రామపంచాయతీలో అండర్ డ్రైనేజీ కాలవలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ తరపున పట్టణంలో రూ.33 కోట్లతో 150 పనులను చేస్తున్నట్లు చెప్పారు. రూ.21 కోట్లతో పట్టణంలో అండర్ డ్రైనేజీ పనులను చేస్తున్నామన్నారు. జుర్రేరు వాగు లో మురికి నీరు కలిసి నీరు కలుషితమవుతుండడంతో వాగు ఇరువైపులా అండర్ డ్రైనేజీ కాల్వను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి 5 సంవత్సరాల పాలనలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసిపి పాలనలో రౌడీయిజం, దౌర్జన్యం, అరాచకాలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నట్లు తెలిపారు. తప్పు చేస్తే శిక్ష తప్పదన్నారు. అభివృద్ధిలో పోటీ పడాలని, దౌర్జన్యాలు, రౌడీయిజం చేయడంలో కాదన్నారు. వైసిపి పాలనలో పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పారిపోతే, చంద్రబాబు నాయుడు పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించి రూ.13 లక్షల కోట్లు రాష్ట్రంలో వివిధ పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, వైద్య సిబ్బందికి తాగునీటి సమస్య ఉందని, తన దృష్టికి తేవడంతో సొంత నిధులు రూ 10 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఏఈ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ డిఈ మధుసూదన్, ఏఈ సాయి కృష్ణ, ఎంపీడీవో నాగరాజు, తహసిల్దార్ నారాయణరెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెంట్ ఉమాదేవి, గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, వైస్ చైర్మన్ పెద్దరాజుపాలెం భూషన్న, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మిట్టపల్లె, పాతపాడు సర్పంచులు వై.తులసిరెడ్డి, బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటి పల్లె ఉప సర్పంచి బండి మౌళేశ్వర రెడ్డి, కుక్కల గంట చెరువు అధ్యక్షులు నర్ల మదనమోహన్ రెడ్డి, నాయకులు రామిరెడ్డి గారి అమర్నాథ్ రెడ్డి, సంగు శంకేశ్వర రెడ్డి, మీరాపురం నారాయణరెడ్డి, రాయలసీమ సలాం, అల్తాఫ్ హుస్సేన్, అత్తార్ అను, సయ్యద్ హుస్సేన్ నియాజీ, రహీం నాయక్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




ప్రభుత్వ వైద్యశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

మీడియా స్వేచ్ఛకు టిడిపి ప్రాధాన్యత

- ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలం డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - సిరివెళ్ల

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు తెలుగుదేశం పార్టీ స్వేచ్ఛ కల్పిస్తుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో ఆయన ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆయన ప్రజాశక్తి సిరివెళ్ల మండల విలేఖరి ఎస్.మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి క్యాలెండర్ రంగురంగుల ఫోటోలు, విలువైన సమాచారంతో ఆధునికతను జోడించుకొని ముందుకు వెళ తుందన్నారు. పొలిటికల్, పాఠకులకు, ప్రకటనలదారులకు ప్రతి సంవత్సరం నూతన సంవత్సరానికి ముందే క్యాలెండర్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్మిక కర్షక వ్యాపార రంగాల అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజాశక్తి ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ, నీటి సంఘం చైర్మన్ సూరరామ, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాశక్తి అభిమానులు పాల్గొన్నారు.



- ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



కాల్వ గట్టుపై పడేసిన పాల ప్యాకెట్లు

కెసి కాలువ గట్టుపై అంగన్వాడీ పాల ప్యాకెట్లు

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్ల పరిధిలోని కెసి కెనాల్ 16వ లాక్ నుండి ఉపకాలువ ద్వారా గోవింద పల్లె దారి, శిరివెళ్ళకు వచ్చే సరిహద్దు కాలువ గట్టుపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే ప్రభుత్వ పాల ప్యాకెట్లు పడి ఉన్నాయి. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పంపిణీ చేయాల్సిన పాల ప్యాకెట్లకు పాల పరిమితి ఇంకా రెండు నెలలు ఉన్నప్పటికీ పాల ప్యాకెట్లు కాలువ గట్టుపై పడి ఉండడం పట్ల పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా..? లేక పౌష్టిక ఆహారం పంపిణీ చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? అని పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

34 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని పెద్దబోధనం గ్రామ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దావిదును అదుపులోకి తీసుకుని, అతని వద్దనున్న 34 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన దావిదు అనే వ్యక్తి అక్రమంగా మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి గ్రామ సమీపంలో విక్రయిస్తుండగా గుర్తించి దాడులు చేసినట్లు చెప్పారు. అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ముత్తలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బుచ్చర్ల నడిపి ఓబులేసు (49) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. నడిపి ఓబులేసు గురువారం రాత్రి గుండెపోటుతో తీవ్ర అస్వస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందారు. మృతునికి భార్య ఓబుల సుబ్బమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు.



గుండెపోటుతో మృతి చెందిన నడిపి ఓబులేసు

8 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం : ఎస్ఐ

- పోలీసు అదుపు ఇద్దరు మహిళలు



ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండలంలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో కల్తీ నెయ్యి అమ్ముతున్నారనే అనుమానంపై ఇద్దరు మహిళలను, 8 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నట్లు బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్ఐ మణికంఠ శుక్రవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొట్టుకూరు గ్రామంలో కల్తి నెయ్యి అమ్ముతున్నారని అనుమానంపై నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ మణికంఠ, నంద్యాల ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడు సంయుక్తంగా దాడులు నిర్వహించమన్నారు. దాడులలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొర్ర కోమటి కమలమ్మ, నందికొట్కూరు మండలం కోళ్ల బావాపురం గ్రామానికి చెందిన ఎరుకలి కావేటి సుంకమ్మలను అదుపులోకి తీసుకొని 8కేజీల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. తదుపరి పరీక్షల నిమిత్తం నంద్యాల ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడు స్టేట్ ఫుడ్ లాబరేటరీ హైదరాబాద్‌కు పంపినట్లు తెలిపారు.

రద్దీగా మారిన మల్లన్న క్షేత్రం

- వసతి గృహాల్లేక ఇబ్బందులు పడ్డ జనం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

వరుస సెలవులు కావడంతో శ్రీశైల క్షేత్రం భక్తులు, యాత్రికులతో రద్దీగా మారింది. తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో శ్రీ స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలు, క్షేత్ర ప్రధాన వీధులు రద్దీగా మారాయి. వచ్చిన భక్తులకు వసతి గృహాల్లేక ఇబ్బందులు పడ్డారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ వేళల్లో మార్పు చేసిన దేవస్థానం అధికారులు తెల్లవారుజామున 3:30 నిమిషాలకు మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, ప్రాతఃకాల సేవ పూజ, మహా మంగళ హారతి సేవలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి అమ్మ వార్ల దర్శనానికి వీలు కల్పించారు. స్వామి అమ్మ వార్ల దర్శనానంతరం అన్నదాన మందిరంలో మహా ప్రసాదాన్ని స్వీకరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇఒ శ్రీనివాసరావు క్షేత్రంలో పర్యవేక్షిస్తూ విభాగాధికారులను అప్రమత్తం చేశారు.

ఎస్ఐకి ప్రజాసంఘాలు ఘన సన్మానం



ఎస్ఐ తిరుపాలును సన్మానిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు పోలీస్ స్టేషనుకు బదిలీ పై వచ్చిన ఎస్ఐ పి తిరుపాలును వివిధ ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన ప్రజాసంఘాల నాయకుల్లో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇన్‌ఛార్జీ శ్రీకోట ప్రభాకర్ మాదిగ, మాల మహానాడు నాయకులు కలబండి బాలస్వామి భేతి పుల్లయ్య రవీంద్ర, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం నాగరాజు మాదిగ, మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు జడల శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల మోహన్ మాదిగ పాల్గొన్నారు.

28న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని మంగపల్లి గ్రామంలో ఈ నెల 28న పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు దస్తగిరిని తెలిపారు. గుండె జబ్బు చర్మవ్యాధి కంటి జబ్బు పంటి జబ్బు స్త్రీవ్యాధి నిపుణులు అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన వారందరికీ ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



ఆనంద రెడ్డి(ఫైల్)

ప్రజాశక్తి - కొత్తపల్లి

కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందాడు. పోలీస్‌ల వివరాల మేరకు.. అల్లూరి సీతారామరాజు జిల్లా తెలిపేరు గ్రామం, దేవీపట్నం మండలానికి చెందిన యువకుడు అందాల ఆనంద రెడ్డి(24) రెండు నెలల కిందట తన తమ్ముడు రామకృష్ణారెడ్డితో కలిసి కొత్తపల్లి మండలం వీరభద్ర దుర్గం (చీమల తిప్ప) దగ్గర కోదా శ్రీను వద్ద, కృష్ణా నదిలో చేపలు పట్టడానికి ఇద్దరు కూలి పనికి వచ్చారని తెలిపారు. ప్రతి రోజూ చేపలు వేట చేస్తూ ఉండే వారు. అలాగే ఈ నెల 21న మధ్యాహ్నం 3గంటలకు బోటులో చేపలు పట్టడానికి కృష్ణానదిలోకి వెళ్ళిన్నాడు. బోటుకు కట్టిన తాడు తెగిపోయిందని, ఆనంద రెడ్డి తాడును అందుకునే క్రమంలో ప్రమాదవశాత్తు నదిలో పడ్డాడు. గాలి ఎక్కువగా ఉండడంతో చేపల వలతోపాటు కొట్టుకుపోయి, నదిలో మునిగి చనిపోయినాడు. చనిపోయిన వ్యక్తి తమ్ముడు అందాల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆర్ శేషారామ్ సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వేల్పుల ఆనంద్ కుమార్

ప్రజాశక్తి - పాములపాడు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరిక దృఢత్వాన్ని కలిగిస్తాయని ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని చెలిమిల్ల గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై ఆయన కబడి పోటీలను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఆనందాన్ని ఇవ్వడంతోపాటు శారీరక ధృడత్వాన్ని కలగజేస్తాయన్నారు. కబడ్డీ పోటీలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆటలలో గెలుపు ఓటములు సహజమేనని వాటిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేత గట్టు శంకర్ గౌడ్, ఎల్ల గౌడ్, శ్రీనివాసులు, మేకల సుధాకర్, చాకలి శివుడు, వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటరమణ, రాము గౌడ్, వేల్పుల రాజు, కిట్టు సత్యరాజు, మాల మహానాడు నాయకులు కలబండి అంకన్న, ఎస్ బాలయ్య సంఘ పెద్దలు పాల్గొన్నారు.

అవకాశాలు కల్పిస్తే అద్భుతాలే..



వీర్‌బాల్ దివాస్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - చాగలమర్రి

బాలలకు సరైన అవకాశాలు కల్పిస్తే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి అద్భుతాలు సృష్టిస్తారని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. చాగలమర్రిలోని 17వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తైన బాలలలో ధైర్యం, త్యాగం, దేశభక్తి విలువలను నాటడమే వీర్ బాల్ దివస్ ఉద్దేశమన్నారు. అలాగే 13, 6, 9, 3 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు మండలంలోని మద్దూరు, చెంచు కాలనీ, వనిపెంట, ముత్యాలపాడు, గొట్లూరు, కొత్తపల్లె, చింతలచెరువు, మూడురాళ్లపల్లె, పెద్దవంగలి, తిప్పనపల్లె, జ్ఞానాపురం, ఎం తండా తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.


ఐదెకరాల ప్రభుత్వ భూమికి ఎసరు

- ఓ ఉద్యోగి భార్య పేరిట డి పట్టా

ప్రజాశక్తి - ప్యాపిలి

కాపాడాల్సిన రెవెన్యూ అధికారే ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడు. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి రికార్డులను తిరగ రాసిన ఉదంతం ప్యాపిలి మండలంలో చోటు చేసుకుంది. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మెట్టుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 265-1లో మొత్తం విస్తీర్ణం14-8100 ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో కొంత భాగాన్ని అసైన్మెంట్ చేసి పేదలకు పంచి పెట్టారు. మిగిలిన భూమిపై స్థానిక రెవెన్యూ అధికారి కన్ను పడింది. ఐదెకరాల బోయ చిన్న ఎల్లమ్మ భర్త బోయ హనుమన్నకు డి-పట్టా ఇచ్చారు. ప్రభుత్వ భూమికి సంబంధించి ప్యాపిలి మండల రెవెన్యూ అధికారులు, అక్కడ పని చేసే ఓ రెవెన్యూ ఉద్యోగి భార్య పేరిట పట్టాదారు పాసుబుక్ జారీ చేశారు. సర్వే నంబర్ 265-1లో 1735 ఖాతా నెంబర్ ఇస్తూ బోయ చిన్న ఎల్లమ్మకు డి-పట్టా ఇచ్చారు. ఈ పట్టా 2012న ఆన్‌లైన్‌లో నమోదు చేశారని తెలుస్తోంది. ఈ పట్టాదారు పాస్ బుక్‌లపై బ్యాంకుల్లో రుణాలు కూడా తీసుకున్నారని సమాచారం. ఏళ్లు గడిచినా ఈ విషయం అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

ఉద్యోగులే చేశారా..? రైతులకు పట్టాదారు పాస్ బుక్ జారీ చేయాలంటే గ్రామ విఆర్ఒ, సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తహశీల్దార్, తహశీల్దార్ వెరిఫై చేసి ఆన్‌లైన్‌లో సంతకాలు చేయాలి. పట్టా అయితే గతంలో ఉన్న అసైన్మెంట్ రిజిస్టర్‌లను పరిశీలించి సరైనవి అని తేలితే అధికారులు సంతకం చేసి పట్టా పాస్ బుక్ జారీ చేయాలి. ఇదంతా ఆన్‌లైన్‌లో జరిగే ప్రక్రియ. కానీ మెట్టుపల్లి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఇచ్చిన బోయచిన్న ఎల్లమ్మ పట్టా విషయంలో పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి చెందిన బోయ చిన్న ఎల్కమ్మకు, పట్టా ఇవ్వడం అనేది చట్ట వ్యతిరేకం.



జిల్లా: Nandyala - నంద్యాల				మండలం: PEAPALLY - ప్యాపిలి				గ్రామం: METTUPALLE - మెట్టుపల్లె				Survey No: 265-1				
క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	సాగుకు పనికి రాని విస్తీర్ణం	సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం	భూమి స్వభావం	శిస్తు (రూ.)	భూమి వివరణ	జల దారము	ఆయకట్టు విస్తీర్ణం	ఖాతా నెంబరు	పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు)	అనుభవ స్వభావం	రిమార్కులు	
1	265-1	14.8100	0.0000	14.8100	ప్ర.భూమి	0.00	మెట్ట	వర్షాధారం	0.0000	236	ఆవుల నాగలక్ష్మమ్మ (మల్లయ్య)	ఆవుల నాగలక్ష్మమ్మ (మల్లయ్య)	2.5000	వారసత్వం	-	
2	265-1	14.8100	0.0000	14.8100	ప్ర.భూమి	0.00	మెట్ట	వర్షాధారం	0.0000	1051	పిక్కిలి లక్ష్మిదేవి (పిక్కిలి రమేష్ నాయుడు)	పిక్కిలి లక్ష్మిదేవి (పిక్కిలి రమేష్ నాయుడు)	3.0000	వారసత్వం	-	
3	265-1	14.8100	0.0000	14.8100	ప్ర.భూమి	0.00	మెట్ట	వర్షాధారం	0.0000	1735	బోయచిన్నఎల్లమ్మ (హనుమన్న)	బోయచిన్నఎల్లమ్మ (హనుమన్న)	5.0000	వారసత్వం	-	
4	265-1	14.8100	0.0000	14.8100	ప్ర.భూమి	0.00	మెట్ట	వర్షాధారం	0.0000	10006	మిగులుభూమి (మిగులుభూమి)	మిగులుభూమి (మిగులుభూమి)	4.3100	unknown	-	

బోయ చిన్నఎల్లమ్మ పేరు మీద ఉన్న అడంగల్

పట్టా ఇచ్చింది నిజమే..

మెట్టుపల్లి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి కుటుంబ సభ్యుల పేరిట బోయచిన్న ఎల్లమ్మ పట్టా పాస్ బుక్ జారీ చేసిన మాట వాస్తవమే. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. ఆన్‌లైన్‌లో తీసివేసేందుకు, ఎక్కించడానికి ఆప్షన్ లేదు.

- భారతి తహశీల్దార్, ప్యాపిలి మండలం.

ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై నిరసన

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును మార్చడంపై జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల, జూపాడుబంగ్లా, 80బన్నూరు సచివాలయాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టి వినతి పత్రాలు అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి రాము మాట్లాడుతూ వామపక్షాల సారథ్యంలో 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించినట్లు గుర్తు చేశారు. పేదలకు కష్టజీవులకు గ్యారంటీ జాబుగా ఉన్న వాటిని ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గాంధీజీ పేరు పార్లమెంటులో సవరించి గాంధీజీని చంపిన రామ్ జి పేరు మార్పు చేయడం విచారకరమన్నారు. పేదలకు, కష్టజీవులకు ఉపాధి హామీ పనిని దూరం చేసే కుట్రతో కొత్తగా చట్టం చేయడం దుర్మార్గమన్నారు. యథావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలపై పెత్తనం కాకుండా కేంద్ర నిధులు రాష్ట్రాలకు 90 శాతం కేటాయించాలని మిగతా పది శాతం రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించి ఉపాధి హామీ పనిని సమర్థవంతంగా అమలు చేయాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను కష్టజీవులను ఉపాధి శ్రామికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దేవరాజు, సుబ్బరాయుడు, నారాయణమ్మ, సుజాత లక్ష్మీదేవి, సుంకమ్మ, వీరమ్మ, దేవమ్మ, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

నూనెపల్లె వైభవాన్ని కాపాడాలి

- ఎంపీకి నూనెపల్లె అభివృద్ధి కమిటీ వినతి



ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ప్రాంత గత వైభవాన్ని కాపాడాలని నూనెపల్లె అభివృద్ధి కమిటీ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.శంకరయ్య ఎంపీ బైరెడ్డి శబరిని కోరారు. మార్కాపురం నుండి గుంతకల్‌కు ప్యాసింజర్ రైలు ఏర్పాటుకు కషి చేయడపం పట్ల ఎంపీకి శుక్రవారం నూనెపల్లె అభివృద్ధి కమిటీ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. అలాగే నూనెపల్లె రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరగాలని, వేలాదిమంది జనం ప్రతి రోజు రైల్వే ట్రాక్ దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఎంపీకి సమస్యను విన్నవించారు. భూ సేకరణకు నిధులు మంజూరు చేయించాలని, నూనెపల్లె ప్రాంత గత వైభవాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయంపై ఎంపీ స్పందిస్తూ నూనెపల్లె ఆర్‌యుబి నిర్మాణం కోసం కచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తోట మద్దిలేటి, ఆముదాల చందు, తోట భూపాలు, రామస్వామి, సింహాద్రి రామ్మూర్తి, బాల గౌడ్, తోట ధనుంజయుడు, తోట చిన్న సుబ్బయ్య, నాగేంద్రనాథ్ రెడ్డి, తోటపార్థులు, బుసగాని వెంకటేశ్వర్లు, రాచాల రామ్మూర్తి, తోట సురేష్, రాముడు, జాగటి బాలు, బాబు, న్యాయవాది శ్రీనివాసులు, రఫీ, మోహన్, వెంకటసుబ్బయ్య, సిద్ధార్థ చైతన్య, ఖలీల్, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వేతో భూ సమస్యలు పరిష్కారం : తహశీల్దార్

ప్రజాశక్తి - కొత్తపల్లి



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతుల భూ సమస్యలకు రీ సర్వేతో చెక్ పెట్టనున్నట్లు తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. మండలంలోని ఎర్రమఠం గ్రామంలో భూ రీసర్వే చేసేందుకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు రీసర్వే చేసి చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రీ సర్వే జరిగే సమయంలో ప్రతి రైతు సహకరించాలన్నారు. పొలం హద్దులు గ్రామ సర్వేర్‌కి, వీఆర్వోలకి తగిన హక్కు పత్రాలతో హాజరై చూపించుకొని భూమిని నిర్ణయించుకోవాలని తెలిపారు. రైతులు భూమి తగాదాలు లేకుండా పరస్పర రైతులు సహకార భావంతో అలయన్స్ లోపల ఉన్న వాటికి సర్దుబాటు చేసుకోవాలన్నారు. వేరియేషన్ ఇద్దరు రైతుల మధ్యన ఎక్కువగా ఉన్నచో ఆర్ఒఆర్ కండక్ట్ చేసి రైతులందరికీ తగిన న్యాయం చేయనున్నట్లు చెప్పారు. రైతులందరూ గ్రామాలకు రీ సర్వే చేసేందుకు వచ్చిన అధికారులకు సహకరించాలన్నారు. గ్రామ సభకు రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, మండల సర్వేర్ రాజశేఖర్, సర్పంచి బాల ఎల్లయ్య, టిడిపి నాయకులు చంద్ర రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి వేణుగోపాల్, విలేజ్ సర్వే వెంకటేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని.. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - నంద్యాల



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జ దశరథ రామిరెడ్డి

జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని కర్నూలు జిల్లాలోనే ఏర్పాటు చేయాలని రాయలసీ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి కోరారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కాల్సిన జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని కర్నూలు జిల్లాలోనే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోనిసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జూపాడు బంగ్లా ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన సుమారు 1,800 ఎకరాల విస్తారమైన భూమి అందుబాటులో ఉందని, అలాగే కేసీ కెనాల్, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీటి వసతి కల్పించే పూర్తి అవకాశం ఉన్న ఈ ప్రాంతంలోనే ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశామన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి జూపాడు బంగ్లా వద్దే ఈ జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, జానోజాగో మహబూబ్ బాష, కొమ్మా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగ

- ఘనంగా వంగవీటి రంగ 37వ వర్ధంతి వేడుకలు



వంగవీటి రంగ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఆళ్ళగడ్డ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని పలువురు పేర్కొన్నారు. వంగవీటి రంగ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆళ్ళగడ్డ నియోజకవర్గం రంగా-రాధా మిత్రమండలి అధ్యక్షులు బావికాడి గుర్రప్ప ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ అన్యాయానికి ఎదురు నిలిచి, ప్రజల పక్షాన నిస్వార్థంగా నిలబడిన రంగ త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, వీరయ్య, చిన్న పెద్దయ్య, దూలం చైతన్య, అర్జీ గారి శ్రీను, మంగమ్మగారి ప్రసాద్, కోటేశ్వరావు, మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని బసవన్నకట్ట వీధిలో టిడిపి యువ నాయకులు, కాపు, బలిజ యువజన సంఘం నాయకులు ఆవుల ప్రతాప్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి రంగా పేద, బడుగుల కోసం పాటుపడ్డారన్నారు. రాజకీయంగా, సేవాపరంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కాపు బలిజ యువ నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం పునరుద్ధరణ పనులను మంత్రి పరిశీలన

ప్రజాశక్తి - బనగానపల్లె



పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం పునరుద్ధరణ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పురాతన భవనాలు దెబ్బతినకుండా మరమ్మతు పనులు జరిగేలా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం సివిల్ సప్లై గోడౌన్‌ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ బియ్యం స్టాకు, ఇతర నిత్యవసర వస్తువుల స్టాక్‌ను పరిశీలించారు. పిడిఎస్ పథకం కింద లబ్ధిదారులకు అందజేస్తున్న సరుకుల నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

అప్పలరాజుపై పిడి యాక్ట్‌ను ఉపసంహరించాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్



ప్రజాశక్తి - ప్యాపిలి

రైతు నాయకులు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించి విడుదల చేయాలని డోన్ సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, చిన్న రహిమాన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో వారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై అప్పలరాజు నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకునిపై అక్రమ కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫార్మా లాబీ, కార్పొరేట్లు కొమ్ముగాసి, వారిని సంతృప్తిపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజల కోసం పని చేస్తున్న అప్పలరాజుపై పిడి యాక్ట్ కేసును ఉపసంహరించి, వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రజాతంత్రవాదులు, వామపక్ష, లౌకిక పార్టీలు, సంఘాలు ప్రభుత్వ చర్యను ఖండించి పిడి యాక్టు కేసును ఉపసంహరించేలా ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు సుదరయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

పోలీసు చర్యలను ఖండిస్తున్నాం

- బార్ అసోసియేషన్ న్యాయవాదులు



ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పోలీసు వారి చర్యలను ఖండిస్తున్నామని నందికొట్కూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. శరభయ్య పేర్కొన్నారు. నందికొట్కూరు అడ్వకేట్ అసోసియేషన్ వి. శరభయ్య ఆధ్వర్యంలో శుక్రవారం విధులు బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ పత్తికొండలో గంజాయి కేసు ముద్దాయిని హాజరపరచగా చిప్పగిరి, పత్తికొండ మండలం పోలీస్ స్టేషన్ వారు విషయం తెలుసుకొని సివిల్ డ్రెస్సులో పోలీసులు కోర్టులోకి వచ్చి కోర్టులో ఉన్న ముద్దాయిని బలవంతంగా తీసుకెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది చట్ట విరుద్ధమైన చర్య అని పేర్కొన్నారు. కోర్టు హాల్‌లో ఉన్న ముద్దాయిని పోలీసులు అరెస్టు చేయడానికి హక్కు లేదని తెలిపారు. కోర్టు బయట మాత్రమే అరెస్టు చేయాలన్నారు. పోలీసు వారి చర్యను ఖండిస్తూ, పత్తికొండ అడ్వకేట్ బార్ అసోసియేషన్‌కు మద్దతును తెలియజేస్తూ నిరసన చేపట్టామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానంలో తెలంగాణ ఉన్నత విద్యాశాఖ కమిషనర్

ప్రజాశక్తి - బనగానపల్లె



మండలంలోని నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేన శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన కమిషనర్‌కు ఆలయ చైర్మన్ పివి నాగార్జున రెడ్డి, పూజారులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు ఆలయం మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పీవీ.కుమార్ రెడ్డి, పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తూట్ మినీ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ప్యాపిలి



ముత్తూట్ మినీ ఫైనాన్స్ కార్యాలయాన్ని టిడిపి నాయకులు ఖాజాపీర్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ముత్తూట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనేది భారత దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అని, ప్రధానంగా బంగారు రుణాలపై దృష్టి సారిస్తుందన్నారు. వీటితోపాటు మైక్రోఫైనాన్స్, ఇన్సూరెన్స్, మనీ ట్రాన్స్‌ఫర్స్ వివిధ రకాల పెట్టుబడి పథకాలు డిబెంచర్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివి అందిస్తుందన్నారు. నియోగదారులకు ఆర్థిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుందని తెలిపారు. అలాగే డిజిటల్ సేవలు, బంగారు రుణాలు తక్షణ అవసరాల కోసం బంగారంపై రుణాలు, తక్కువ వడ్డీ రేట్లు, మైక్రోఫైనాన్స్ చిన్న వ్యాపారాలు, తక్కువ ఆదాయ వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. పెట్టుబడులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు డిబెంచర్లు, మ్యూచువల్ ఫండ్స్ మా వివిధ రకాల బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కొంగనపల్లి మధు, రామ్మోహన్ ప్రిన్సిపాల్ మధు పాల్గొన్నారు.

ఘనంగా చార్లెస్ బాబేజ్ 234వ జయంతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల (అటానమస్)లో శుక్రవారం కంప్యూటరు పితామహుడు చార్లెస్ బాబేజ్ 234వ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల కంపుటర్ సైన్స్, అప్లికేషన్స్ విభాగపు విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక బృందం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, జి.హేమంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కెబివి.సుబ్బయ్య పాల్గొన్నారు. మొదటగా ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థినీవిద్యార్థులు, చార్లెస్ బాబేజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమమంలో భాగంగా, క్విజ్ ప్రోగ్రామ్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో టి.మాధవ రెడ్డి, డి. దివ్యలత, బి.ప్రత్యూష, షేక్ రహిమూన్ పాల్గొన్నారు.



31న పించన్ల పంపిణీ పూర్తి చేయాలి

- డిఆర్‌డిఎ-వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వైబి. శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జనవరి 2026 నెలకు సంబంధించిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల మొత్తాన్ని ఈ నెల 30న రాష్ట్ర ప్రభుత్వం డబ్ల్యూఈఎ, డబ్ల్యూడిఎస్, పీస్ ఖాతాల్లో జమ చేస్తారని, 31న లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేయాలని డిఆర్డీఏ–వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వైబి. శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పింఛన్ల పంపిణీ బాధ్యత కలిగిన అధికారులు, సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ యాప్ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకొని, వెంటనే యాప్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ నెల 31వ తేదీ ఉదయం నుంచే పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లిపంపిణీ ప్రారంభించి, అదే రోజున 100 శాతం పంపిణీ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిపోయిన వారికి జనవరి 2న తప్పనిసరిగా పంపిణీ చేసి, వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 2,13,630 మంది పింఛన్‌దారులకు దాదాపు రూ.92.41 కోట్ల మేర పింఛన్ మొత్తం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.


ఎస్‌ఐను కలిసిన ప్రజాసంఘాల నాయకులు



ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జయప్పను ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మాల మహానాడు మండల అధ్యక్షులు గాలి పోతుల వెంకటేశ్వర్లు, గుర్రం ప్రభాకర్, గోస ఆనంద్, ఎద్దుల శ్రీనివాసులు, గంట సూరి, లింగం దిన్నె తిరుమలయ్య, గోస స్వామి దాసు, అశోక్, తదితరులు శాలువ పూలమాలలతో ఎస్సై జయప్పను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి దేవస్థానానికి విరాళం


దేవస్థానానికి విరాళం ఇస్తున్న భక్తులు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి అనంతపురం పట్టణానికి చెందిన కామనకట్ట సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు రూ.50,116 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు శుక్రవారం అందచేశారు.

ఘనంగా పల్లకి సేవ మహోత్సవం


చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాలను పల్లకి లో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పివి. నాగార్జున రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీనీ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా బుక్కాపురం నాగరాజు, ఉపాధ్యక్షులుగా వెంకట మోహన్ గౌడ్, బండరాముడు, భారీగాళ్ల మద్దిలేటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్, కార్యదర్శిగా నాగరాజ్ యాదవ్,మధు శేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా బాలకృష్ణ, రామ్మోహన్ లను బేతంచెర్ల పట్టణంలోని కార్యాలయంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల ప్రత్యేక చొరవ చూపించి విద్యా వైద్యం రాజకీయం అన్నిటిలో ప్రత్యేక చొరవ చూపించాలని వారి కోరారు. బీసీ లంత ఐకమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని వారు అన్నారు. బీసీల భవిష్యత్తు కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని బీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

స్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించింది. పౌర్ణమి, మూలానక్షత్రం రోజుల్లో ఊయలసేవ నిర్వహించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. అనంతరం ఊయలలో ఆశీనులుగా చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ నిర్వహించారు. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ చేపట్టారు.

అంకాళమ్మకి విశేష పూజలు.. లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత శ్రీఅంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా అంకాళమ్మకి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం నిర్వహించారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి


ఆత్మకూరు : ప్రచార జాతాలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు


కొత్తపల్లి : మాట్లాడుతున్న సిఐటియు నాయకులు


నందికొట్కూరు టౌన్ : మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరు, వెలుగోడు, కొత్తపల్లి, నందికొట్కూరు, జూపాడు బంగ్లాలో సిఐటియు నాయకులు ఆటో జాతాను నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం మాట్లాడుతూ ఆటో జాత ద్వారా మహాసభలపై అవగాహన కల్పించడం, ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తామన్నారు. జనవరి 4న విశాఖ నగరంలో జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలను సమీకరిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విశాఖ నగరం వేదికగా ప్రజలకు వివరిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చాక కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, కార్పొరేటర్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు.

ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు శాఖపట్నంలో నిర్వహించే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు శుక్రవారం ఆత్మకూరు, వెలుగోడు, నందికొట్కూరు టౌన్, జూపాలు బంగ్లా, కొత్తపల్లిలో ప్రచార జాతాలను ముమ్మరంగా నిర్వహించారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు సద్దాం, కార్యదర్శి రామ్ నాయక్, నాయకులు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు రణధీర్‌లు మాట్లాడారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికులను పెట్టుబడిదారులకు నయా బానిసలుగా మార్చేందుకు కుట్రపన్నుతుందని విమర్శించారు. మహాసభలకు ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య, రైట్ బాష, మహమ్మద్, మల్లయ్య, అస్లాం పాల్గొన్నారు.

కొత్తపల్లి : విశాఖ నగరంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రామ్ నాయక్, నాయకులు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, మండల కార్యదర్శి దినేష్ తెలిపారు. కొత్తపల్లి మండల కేంద్రంలో సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతను నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలను ప్రశ్నించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దాసు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, జిల్లా నాయకులు రామ్ నాయక్, గోపాలకృష్ణ అన్నారు. జూపాడు బంగ్లా మండలంలో సిఐటియు మండల కార్యదర్శి ఆకుల రాము అధ్యక్షతన ఆటో జాత ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టడానికి సిఐటియు నిర్వహిస్తున్న అఖిలభారత మహాసభలకు కార్మికులు కష్టజీవులు రైతులు శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, హమాలి, ఆటో కార్మికులు, శ్రామికులు, రైతులు పాల్గొన్నారు.


ఆర్‌టిసి ప్రయాణికులకు మినరల్ వాటర్

- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి - బస్టాండ్‌లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం


.ప్రారంభం అనంతరం ప్రయాణికుడితో నీళ్లు తాగిస్తున్న ఎంపీ, కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు ఉచితంగా మినరల్ వాటర్ అందించేందుకు పార్లమెంట్ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. నంద్యాలలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు పార్లమెంట్ నిధులు రూ.9 లక్షలతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో కలిసి జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆర్టీసీ ప్రయాణికులు, కార్మికులకు శుద్ధి చేసిన మంచినీరు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ బస్టాండ్ నుంచి ప్రతిరోజూ సుమారు 22 వేల మందికి పైగా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎంపీ బైరెడ్డి శబరి ఎప్పుడూ అభివృద్ధి ప్రతిపాదనలు సమర్పిస్తున్నారని ప్రశంసించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో పెయింటింగ్, డ్రైనేజీ మరమ్మత్తులు, టాయిలెట్ల పునరుద్ధరణ, సరైన పార్కింగ్ సదుపాయాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు


ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంపీ బైరెడ్డి శబరి

చెప్పారు. కాంప్లెక్స్‌లో దుకాణదారులు ఎంఆర్పీ ధరకే వస్తువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల వ్యవధిలో బస్టాండ్ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ శుద్ధి చేసిన మంచినీటితో సుమారు 60 శాతం రోగాలను నివారించవచ్చన్నారు. కలుషిత నీరే అనేక వ్యాధులకు కారణమన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందించడమే లక్ష్యంగా ఎంపీ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో అవసరం ఉన్న ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉచితంగా శుద్ధి చేసిన నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పారిశుధ్య కార్మికులు తమ సమస్యలపై ఎంపీకి వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, ఆర్టీసీ డిపిటిసి రజియా సుల్తానా, డిపో మేనేజర్ జెవి. మాధవిలత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఆర్ఈఈ. ఈ.శ్రీనివాసులు, డీఈఈ శివమోహన్, ట్రాఫిక్ సీఐ చాన్ బాషా, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలు

- ధర్మకర్తల మండలి సమావేశం చైర్మన్ రమేష్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు అధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యులైన శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు, ప్రత్యేక ఆహ్వానితులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ నాటి సమావేశంలో మొత్తం 55 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 47 అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. మరో 5 అంశాలను మరింత కూలంకషంగా చర్చించి తగు నిర?యం తీసుకోవడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల సౌకర్యార్థం క్యూ కాంప్లెక్సు నిర్మాణాన్ని నిర్మించాలని తీర్మానించామన్నారు. ఇందుకు సంబంధించిన ప్లాన్ మరియు అంచనాలను రూపొందించి తదనుగుణంగా చర్యలు తీసుకోబడుతాయన్నారు. భక్తులలో మరింతగా భక్తిభావాలను పెంపొందింపజేసి వారిలో ఆధ్యాత్మికచింతనను కలిగించేందుకు నక్షత్రవనంలో 150 అడుగుల అర్ధనారీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర?యించామన్నారు. వైదిక, శిల్పరంగాలకు చెందిన నిపుణుల సూచనలు సలహాల మేరకు ఈ విగ్రహం రూపొందించ బడుతుందన్నారు.సిమెంటుతో ఈ విగ్రహాన్ని తయారు చేయాలని నిర?యించినట్లుగా తెలియజేశారు. చెంచుగూడాలలో విరివిగా ధర్మప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించామన్నారు. ధర్మప్రచార కార్యక్రమాలలో పాల్గొను చెంచు గిరిజనులకు హుండీల ద్వారా వచ్చే వస్త్రాలను (చీర, పంచెలను) బహూకరించడం జరుగుతుందని కూడా తెలియజేశారు. హాటకేశ్వరం వద్ద గల దేవస్థానం స్థలంలో విశాలమైన పార్కింగు ప్రదేశం ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లుగా తెలియజేశారు. ఈ పార్కింగు ప్రదేశాలలోనే శౌచాలయం వంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీ భ్రమరాంబాదేవి ఆలయ ప్రవేశద్వార మండపంలో ఒక స్తంభం లోపలివైపుకు కొద్దిగా ఒరిగినట్లుగా కనిస్తుందన్న కారణంగా భద్రతను ద ష్టిలో ఉంచుకుని మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను నిపుణుల సూచనలు అనుసరించి అమ్మవారి రాజగోపుర పునర్నిర్మాణాన్ని చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ విషయమై ఆయా రంగాలలోని నిపుణుల సలహాలను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. శ్రీశైలక్షేత్ర పరిరక్షణలో భాగంగా దేవాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి క్షేత్రపరిధిలో అన్యమత ప్రచారం జరగకుండా చూసేందుకు, క్షేత్రంలో మద్యం, మాంసం మొదలైన నిషేధిత వస్తువులు రాకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేకంగా దేవస్థానం అధికారులతో విజిలెన్సు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. దేవస్థానంలో విధులు నిర్వహించే ఎస్.పి.ఎఫ్ సిబ్బందిని పర్యవేక్షించేందుకు మరియు క్షేత్ర భద్రతా చర్యల పర్యవేక్షణకు డి.ఎస్.పి స్థాయి అధికారిని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించినట్లు తెలియజేశారు. అదేవిధంగా భద్రతా చర్యలలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీలు చేసేందుకు బాంబు స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేసుకోవాలని కూడా తీర్మానించామన్నారు. ఇంకా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మరియు ఉగాది మహోత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా వుండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్షేత్రాన్ని దర్శించే సామాన్య భక్తులకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.



ధర్మకర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పి. రమేష్ నాయుడు

పేదల సంక్షేమానికి నిరంతర పోరాటం : సిపిఐ



నంద్యాల అర్బన్ : జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పేర్కొన్నారు. సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆయాన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, జిల్లా నాయకులు మురళీధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే బనగానపల్లె, బేతంచెర్ల, శ్రీశైలం మండలం సుండిపెంట, నందికొట్కూరులలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి.

బేతంచెర్ల : అమరవీరుల త్యాగాలు, రక్త తర్పణాలు, విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణాలే కమ్యూనిస్టుల ఆస్తి అని సిపిఐ పట్టణ కార్యదర్శి దస్తగిరి అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి భార్గవ్, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ప్రదీప్, మధు, ఖదీర్, బాలు, గోపి, టైలర్ బాలు, తిరుపాలు, మధుకిశోర్, ఎల్లకృష్ణ, బాలాజీ, రాజేష్ సురేష్, రవితేజ, మధుశేఖర్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్ట్ : సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవన్ ఎదుట సిపిఐ జెండాలతో దాదాపు 100 మంది సిపిఐ, ఎఐటియుసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవాలను సీనియర్ నాయకులు ఓబులయ్య సిపిఐ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాగిరెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి పుష్పరాజు, కోశాధికారి రమేష్, మల్లికార్జున, దేవయ్య, గురవయ్య, ఆటో యూనియన్ రాజయ్య, వలి బాష, శ్రీకాంత్, భాస్కర్, హమాలీ యూనియన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : ఆంధ్ర రాష్ట్ర సాధనలో సిపిఐ ముఖ్య భూమిక పోషించిందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి అన్నారు. సిపిఐ శతవార్షికోత్సవం పురస్కరించుకొని పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన స్థానిక పటేల్ సెంటర్‌లో సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు, జగదీష్, షేక్షావలి, నాయకులు వీరస్వామి, మాబాష, రవికుమార్ మున్న, ప్రతాప్, పోచయ్య రాజు మహిళా సమాఖ్య నాయకురాలు దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణికి పునర్జన్మ ప్రసాదించిన అమీలియో హాస్పిటల్ వైద్యులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు అమీలియో హాస్పిటల్ వైద్యులు మరోసారి తమ వైద్య నైపుణ్యాన్ని చాటుకున్నారు. గద్వాల జిల్లా గట్టు మండలం కెటి దొడ్డి గ్రామానికి చెందిన గర్భిణి శివలీలకు అత్యవసర చికిత్స అందించి, ఆమెకు అలాగే గర్భస్థ శిశువులకు ప్రాణదానం చేశారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి మాట్లాడుతూ ఈ నెల 13న గర్భిణి శివలీలకు ఉన్నట్టుండి 27 సార్లు ఫిట్స్ (మూర్ఛ) వచ్చాయి. పలు హాస్పిటల్ తీసుకెళ్ళినా వైద్యానికి నిరాకరించడంతో అమీలియో హాస్పిటల్‌కు వెంటిలేటర్ తో వచ్చారు. పేషెంట్‌కు తగిన పరీక్షలు నిర్వహించి గర్భిణి పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమెకు మూర్ఛ రావడంతో గర్భిణి, ఆమె కడుపులోని కవల శిశువులకు మెదడుకు అంద వలసిన ఆక్సిజన్ అందలేదు. పేషెంట్ పరిస్థితి విషమించడం తో తల్లికి మరియు బిడ్డలకు ప్రమాదమని వైద్యులు, తక్షణమే నిపుణుల బృందంతో ప్రత్యేక చికిత్స ప్రారంభించారు. ఆధునిక వైద్య సదుపాయాల సహకారంతో పేషెంట్‌కు వెంటిలేటర్ సహాయంతో సిజేరియన్ చేశారు. తరువాత ఇద్దరీ పిల్లలకు కూడా ఆక్సిజన్ అందకపోవడంతో వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందించారు. ప్రస్తుతం తల్లి, శిశువుల్లు ఇద్దరు సురక్షితంగా ఉన్నారని వైద్యులు. గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి, పీడియాట్రీషియన్ డాక్టర్ విజయవాణి, అనెస్థీసియా డాక్టర్ విజేత, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ చాపే మాట్లాడుతూ ఈ చికిత్సను విజయవంత చేసిన వైద్యులను ప్రశంసించారు. గర్భిణి కుటుంబ సభ్యులు అమీలియో హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మానవతా దృక్పథంతో, అత్యుత్తమ వైద్యం అందిస్తున్న అమీలియో హాస్పిటల్ మరియు డా. శతి మేడమ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

